



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం 05, అక్టోబర్ 2025


# ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు మహర్దశ..

- తెలంగాణలో 10 లక్షల ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు విస్తరణకు ప్రణాళిక
- సీఎం నాయకత్వంలో రైతాంగం సంక్షేమం కోసం లక్షన్నర కోట్లు ఖర్చు చేశాం
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- పామాయిల్ రైతుల రాష్ట్రస్థాయి సమ్మేళనం






దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణ రాష్ట్రంలో పామాయిల్ సాగు చేస్తున్న రైతుల కుటుంబాలకు మహర్దశ వరించిందని తెలంగాణలో పది లక్షల ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు విస్తరణకు ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతుందని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, చేనేత, టెక్స్‌టైల్స్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. మండలపరిధిలోని లింగాలపల్లి గ్రామ శివారులో ఉన్న ఒక పామ్ ఆయిల్ క్షేత్రంలో శనివారం పామాయిల్ రైతుల రాష్ట్రస్థాయి సమ్మేళన కార్యక్రమం స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పామాయిల్ రైతులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతాంగం సంక్షేమం కోసం లక్షన్నర కోట్లు ఖర్చు చేశామని పేర్కొన్నారు.

### పల్లవికి జాతీయ అవార్డు..మంత్రి

## పొంగులేటి అభినందన




### స్థానిక సంస్థల ఎన్నికల్లో

## సత్తా చాటుదాం

- బలమైన అభ్యర్థులను ఎంపిక చేయండి
- నేడు ఖమ్మంలో జరిగే ఆహ్వాన సంఘం సమావేశాన్ని జయప్రదం చేయండి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా




## దుర్గామాత నిమజ్జనానికి పటిష్ట ఏర్పాట్లు




సూర్య ప్రతినిధి ఖమ్మం : దుర్గాదేవి విగ్రహాల నిమజ్జన వేడుకల సందర్భంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు నగరంలోని కాల్వ వోడ్డు నిమజ్జన ఘాట్ ను సందర్శించి, పరిస్థితులను అడిషనల్ డీసీపీ లా%�d%అర్డర్ ప్రసాద్ రావు శనివారం సమీక్షించారు. అదేవిదంగా నిమజ్జన ఏర్పాట్లు, బందోబస్తును పరిశీలించి, ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరిగేలా తగు చర్యలు తీసుకుంటున్నారు.

## ఏజెన్సీ ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది




### నిబంధనల ప్రకారం ఎన్నికల విధులు

## కట్టుదిట్టంగా నిర్వహించాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
- ఎన్నికల విధుల పట్ల సంపూర్ణ అవగాహన కలిగించేలా శిక్షణ
- నామినేషన్ల స్వీకరణకు మండలాల్లో పకడ్బందీ ఏర్పాట్లు
- స్థానిక సంస్థల ఎన్నికల కోసం నామినేషన్ స్వీకరణ, పోస్టల్ బ్యాలెట్ తదితర అంశాల పై మండల అధికారులతో వీసీ ద్వారా సమీక్షించిన అదనపు కలెక్టర్



# నిబంధనల ప్రకారం ఎన్నికల విధులు కట్టుదిట్టంగా నిర్వహించాలి




**ఖమ్మం సూర్య బ్యూరో** నిబంధనల ప్రకారం ఎన్నికల విధులు కట్టుదిట్టంగా నిర్వహించే విధంగా సన్నద్ధం కావాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి శనివారం సాయంత్రం స్థానిక సంస్థల ఎన్నికల కోసం నామినేషన్ స్వీకరణ, పోస్టల్ బ్యాలెట్, టీమ్ ల ఏర్పాటు, తదితర అంశాలపై మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీలు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి నామినేషన్ స్వీకరణకు మండల కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో అవసరమైన మేర కౌంటర్ లు ఏర్పాటు చేసి సంబంధిత ఎంపిటిసి స్థానాలకు నామినేషన్లు స్వీకరించాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు ఎన్నికల నిర్వహణలో సంపూర్ణ మద్దతు ఎంపీడీఓలకు అందించాలని, ప్రతి మండలంలో ఎన్నికల నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన మేర అధికారులు నియామకం పూర్తి చేయాలని అన్నారు. ఎన్నికల విధుల పట్ల అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండేలా పటిష్ట శిక్షణ అందించాలని అన్నారు. నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ తర్వాత పోటీ అభ్యర్థుల ప్రకటన, వారికి గుర్తుల కేటాయింపు తదితర అంశాలపై పూర్తి శిక్షణ అందించాలని అన్నారు. పోలింగ్ అధికారులకు శిక్షణ అందించాల్సి ఉంటుందని, మండలాల్లో ఎన్నికల నిర్వహణకు అవసరమైన సంపూర్ణ సామాగ్రి అందించడం జరుగుతుందని అన్నారు. అక్టోబర్ 6 న మొదటి దశ ర్యాండమైజేషన్ తర్వాత డ్యూటి అలాట్ చేయనున్నట్లు అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు అందరికీ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సర్వీస్ ఓటర్లకు, పీడి యాక్ట్ క్రింద అరెస్టైన వారికి, ఎన్నికల విధులు నిర్వహించే వారికి పోస్టల్ బ్యాలెట్ జారీ చేయడం జరుగుతుందని, ఓటర్ జాబితా పరిధిలో పోస్టల్ బ్యాలెట్ జారీ చేయాల్సిన వారి పేర్లు రౌండప్ చేసుకోవాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల వివరాలు, ఓటర్ జాబితా వివరాలు సంబంధిత పోటీ చేసే అభ్యర్థులకు సమాచారం అందించాలని అన్నారు. నామినేషన్ కేంద్రాల 100 మీటర్ల పరిధిలో ఎటువంటి ర్యాలీ, ప్రచారాలు అనుమతి లేవని, అభ్యర్ధితో పాటు ముగ్గురికి మాత్రమే అనుమతించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల ప్రచార నిమిత్తం ర్యాలీ, సమావేశాల నిర్వహణకు ముందస్తు అనుమతి తీసుకోవాలని, సౌండ్ సెట్, వాహనానికి ప్రత్యేకంగా అనుమతి తీసుకోవాలని, ఎక్కడ కూడా పోటీదారులకు ఒకే రూట్ లో సమావేశాలు, ర్యాలీలో నిర్వహణకు అనుమతి జారీ చేయవద్దని అన్నారు. ఎన్నికల్లో ప్రలోభాలకు గురి చేసేందుకు అక్రమంగా నగదు, మద్యం తరలిస్తే పట్టుకుని సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో దీక్షా రైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, అదనపు డిఆర్డిఓ జయశ్రీ, హౌసింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు మహర్దశ..



ఓఆనాడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీ రామారావు చేతుల మీదగా నాటిన పామాయిల్ మొక్కతో ఆయిల్ ఫామ్ సాగు విస్తరణకు శ్రీకారం చుట్టామన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని 31 జిల్లాలలో ఆయిల్ ఫామ్ సాగుకు మెండుగా అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఈ క్రమంలోనే ఏ ప్రభుత్వంలో ఉన్న ఆయిల్ ఫామ్ సాగు విస్తరణకు సాయశక్తుల కృషి చేశానని దమ్మపేటలోని అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీ ఓఈఆర్ ఆధారంగానే పామాయిల్ గెలల ధర నిర్ణయం జరుగుతుందని తెలిపారు. 15 వేల ఎకరాలకు పైగా పామాయిల్ సాగు ఉన్నచోట పామ్ ఆయిల్ ఫ్యాక్టరీలను నిర్మాణాలు చేపడతామని తెలిపారు. నర్మెట్ట పామాయిల్ ఫ్యాక్టరీ అత్యధునిక టెక్నాలజీతో నిర్మాణం జరిగిందని త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం చేపడతామని తెలిపారు. ఆయిల్ ఫామ్‌లో అంతర పంటల సాగుకుతో రైతులకు అదనపు లాభాలు గడించవచ్చునని, కోకో, జాజి, ఒక్క, అవకాడో, అంతర పంటలు సాగుకు అవకాశాలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. ఈ దిశలోనే లక్షన్నర కోట్లు విలువ చేసే వంట నూనెలను దిగుమతి చేసుకుంటున్నామని పామాయిల్ రైతులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా కార్బన్ క్రెడిట్ పథకంలో నిధులు అదే విధంగా డిమాండ్ చేస్తామని అన్నారు. ఏడాదికి రెండు లక్షల ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు విస్తరణ టార్గెట్ గా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని మంత్రి తుమ్మల తెలిపారు. అనంతరం సమ్మేళనంలో పాల్గొన్న రాష్ట్రస్థాయి పామాయిల్ రైతులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఘనంగా సన్మానించి ఎడ్ల బండి జ్ఞాపికను అందజేశారు. తొలుత కార్యక్రమంలో పాల్గొన్న కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనం నేని సాంబశివరావు మాట్లాడుతూ పామాయిల్ రైతుల సంక్షేమం కోసం.. పామాయిల్ సాగు విస్తరణకు మంత్రి తుమ్మల నాగేశ్వరావు చేసిన కృషి రైతులు మరవలేనిదని అన్నారు. తుమ్మల ఈ ప్రాంత వాసి అవటం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం అని పామాయిల్ రైతుల కుటుంబాలలో ఆనందం చూడటానికి తపించే మంత్రి తుమ్మల పామాయిల్ సాగు పంటపై ఇతర దేశాలకు వెళ్లి పామాయిల్ సాగు మెలకులను తెలుసుకొని రైతులకు పంటపై దిశా నిర్దేశం చేసి రైతులను రాజు చేసే దిశలో మంత్రి తుమ్మల చేసే ప్రయత్నాలు పామాయిల్ రైతులకు వరాలు అని అన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి వచ్చిన రైతులు మాట్లాడుతూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాటపై నమ్మకం ఉండి పామాయిల్ పంటను సాగు చేస్తున్నామని, ఎటువంటి ఇబ్బందులు లేని పామాయిల్ సాగుతూ అన్ని విధాల ఆనందంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నలుమూలల నుండి పెద్ద ఎత్తున పాల్గొన్న రైతులతో పాటు మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు, ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు ఆలపాటి రామచంద్ర ప్రసాద్, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, జనగాం జిల్లా ఆయిల్ ఫామ్ రైతు సంఘం ఉపాధ్యక్షురాలు మేరీ, ఏఎంసీ చైర్మన్ వాసం రాణి శ్రీనివాస్, కోపరేటివ్ సొసైటీ చైర్మన్ ఎల్లిన రాఘవరావు, అశ్వరావుపేట ఆత్మ కమిటీ చైర్మన్ సుంకపల్లి వీరభద్రరావు, సత్తుపల్లి సొసైటీ డైరెక్టర్ చల్లగుళ్ళ కృష్ణయ్య, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కె.వి సత్యనారాయణ, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ ఆనందబాబు, కందిమళ్ల కృష్ణారావు, రైతు పర్వతనేని బాబ్జి, మండల నాయకులు ఎర్రా వసంతరావు,దొడ్డా ప్రసాద్, ఎర్ర గొర్ల రాదయ్య, మాజీ ఎంపీపీ సోయం ప్రసాద్, మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, కాసాని నాగప్రసాద్, యువ నాయకుడు పైడి సాయికుమార్,తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం



కొత్తగూడెం ఆర్‌సి,సూర్య (మేజర్ న్యూస్)–త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటేందుకు సిపిఐ శ్రేణులు సిద్ధం కావాలని, గ్రామకమిటీలు, వార్డు కమిటీలను అప్రమత్తం చేసి పోటీ చేసిన ప్రతి స్థానంలో సిపిఐ అభ్యర్థుల గెలుపుకోసం ప్రతి కార్యకర్త తనవంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. శనివారం సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో జరిగిన లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్ మండలాల జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా సమితి సభ్యులు, మండలాల ముఖ్య నాయకుల సమావేశానికి అయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కొత్తగూడెం నియోజకవర్గంతోపాటు, జిల్లాలో సిపిఐని ఆదరించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ప్రజలు, కార్మికుల పక్షాన సిపిఐ,అనుబంధ ప్రజా,కార్మిక సంఘాలు నిర్వహిస్తున్న పోరాటాలే సిపిఐ అభ్యర్థుల గెలుపుకు బాటలు వేస్తాయని పేర్కొన్నారు. ఎన్నికల సమన్వయంతో వచ్చే పార్టీలు,రాజకీయ నాయకులను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, నిత్యం ప్రజల్లో మమేకమయ్యే పార్టీ సిపిఐ ఒక్కటేనని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో ఎమ్మెల్యే కూనంనేని చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, చట్టసభల్లో అన్నివర్గాల ప్రజల సమస్యలను ప్రస్తావిస్తూ వాటి పరిష్కారంకోసం కూనంనేని చేస్తున్న కృషిని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. సర్పంచ్, ఎంపిటిసి,ఏడిపిటిసి అభ్యర్థుల ఎంపిక బాధ్యత మండల, గ్రామకమిటీలదేనని, ఈ ఎంపికలో ఎలాంటి వత్తిళ్లకు తావివ్వొద్దని సూచించారు. బలమైన అభ్యర్థులను, ప్రజల్లో ఉండే వారిని ఎంపిక చేసి పోటీలో నిలబెట్టి గెలిపించుకోవడం ద్వారా ప్రజలకు సరైన న్యాయం జరుగుతుందని గుర్తించాలన్నారు. డిసెంబర్ 26న ఖమ్మం నగరంలో సిపిఐ శత వసంతాల ముగింపు బహిరంగ సభ, ఉత్సావాలు నిర్వహిస్తున్నామని, బహిరంగ సభ విజయవంతంకోసం ఆదివారం ఖమ్మంలో ఆహ్వానసంఘం సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశానికి జాతీయ, రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని, ఆహ్వానసంఘం సమావేశాన్ని పార్టీ శ్రేణులు జయప్రదం చేయాలనీ కోరారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య, భూక్య దస్రు, మండలాల కార్యదర్శులు ధీటి లక్ష్మీపతి, కోమారి హన్మంతరావు, జిల్లా సమితి సభ్యులు గుత్తుల సత్యనారాయణ, ధనలక్ష్మి, జక్కుల రాములు, రత్నకుమారి, తాళ్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పల్లవికి జాతీయ అవార్డు..మంత్రి పొంగులేటి అభినందన

**ఖమ్మం సూర్య బ్యూరో** పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామానికి చెందిన పల్లవి జాతీయ స్థాయిలో ప్రతిభ చాటడం గర్వకారణమని... ఇది యువతకు ప్రేరణ కలిగించే ఘనత అని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. తాళ్లూరి పల్లవి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రోగ్రామింగ్ అిస్టెంట్ విభాగంలో ఆల్ ఇండియా ట్రేడ్ టాపర్ గా నిలిచి ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన కౌశల్ దీక్షాంత్ సమారోహ్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా శనివారం జాతీయ అవార్డును స్వీకరించింది. ఈ సందర్భంగా విషయం తెలుసుకున్న మంత్రి పొంగులేటి ఓ ప్రకటన విడుదల చేశారు. పల్లవితో పాటు ఆమె తల్లిదండ్రులు తాళ్లూరి రవి, అజితలను కూడా అభినందిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

## దుర్గామాత నిమజ్జనానికి పటిష్ట ఏర్పాట్లు

నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో పోలీసు పహారా పెంచి, సమస్యలు తలెత్తకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపడుతున్నట్లు అడిషనల్ డీసీపీ తెలిపారు.
కార్యక్రమంలో టౌన్ ఏసీపీ రమణమూర్తి, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ మోహన్ బాబు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
ఆదివారం 05, అక్టోబర్ 2025

# గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

-పీహెచ్సీలకు వచ్చే రోగుల పట్ల మర్యాదగా వ్యవహరించాలి
-ఐటీడీఏ ఎడిఎంహెచ్ఓ డాక్టర్ సైదులు





బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)- మారుమూల మండలాల ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసిస్తున్న గిరిజన కుటుంబాలలోని మహిళలు ఎవరైనా గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారికి ఐదు నెలలు నిండిన వారికి తప్పనిసరిగా టిప్పా స్కానింగ్ చేయించే విధంగా అవగాహన కల్పించాలని ఐటీడీఏ ఎడిఎంహెచ్ఓ డాక్టర్ సైదులు పీహెచ్సీ డాక్టర్ల కు సూచించారు. శనివారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ఆదేశాల మేరకు మోరంపల్లి బంజర పీహెచ్సీని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు అందిస్తున్న వైద్యం తీరును పీహెచ్సీలో నిర్వ హిస్తున్న రికార్డులను పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాకాలం నడుస్తు న్నందున పీహెచ్సీ పరిధిలోని గిరిజన గ్రామాలలో డెంగ్యూ, మలేరియా టైఫాయిడ్ ఇతర వైరల్ ఫీవర్స్ విజృంభించే అవకాశం ఉన్నం దున పీహెచ్సీలలో పనిచేసే మెడికల్ ఆఫీసర్లు వైద్య సిబ్బంది సమయపాలన పాటించి విధులు సక్రమంగా నిర్వహించాలన్నారు. పీహెచ్సీలలో గర్భిణీ స్త్రీల నమోదు పెంచాలని, డెలివరీ కోసం వచ్చే గర్భిణీ స్త్రీలకు ప్రత్యే క జాగ్రత్తలు తీసుకొని నార్మల్ డెలివరీ అయ్యే విధంగా చూడాలని పేర్కొన్నారు.పీహె చ్సీకి వచ్చే రోగుల పట్ల మర్యాద పాటించి వారికి సరైన వైద్య చికిత్సలు అందించి తగినన్ని మందులు అందించాలన్నారు.పీహెచ్సీ పరిధిలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు ఇంటింటికి తిరిగి పరిసరాలు పరి శుభ్రంగా ఉంచుకునేలా అవగాహన కల్పించాలని, ఇంటి ముందు ఇంటి వెనక నీరు నిలువ ఉండకుండా జాగ్రత్తలు వహించేలా ప్రజలకు తెలియజేయాలన్నారు. డ్రైనేజీలలో మురికి నీరు నిల్వ ఉండుట వలన దోమలు ప్రబలి మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున పీహెచ్ సిలలో సరిపడా మందులు అందుబాటులో ఉంచుకొని, మలేరియా డెంగ్యూ మరణాలు సంభవించకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మీసాహితి, పాయం శ్రీనివాస్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఖమ్మంలో జరిగే సిపిఐ సన్నహాక సభను జయప్రదం చేయండి

-వీసంశెట్టి పూర్ణచంద్రావు



పాల్వంచ,సూర్య(మేజర్న్యూస్)- మండలపరిధిలోని ఉలవనూరులో జరిగిన చంద్రాలగూడెం, రేగులగూడెం, బంజర, మల్లారం,లక్ష్మీదేవి పల్లి(యు), ఉలవనూరు ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ సమావేశంలో సిపిఐ పాల్వంచ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రావు మాట్లాడారు.భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా డిసెంబర్ నెలలో ఖమ్మంలో ఐదు లక్షల మందితో జరుప తలపెట్టిన భారీ బహిరంగ సభను జయప్రదం చేసేందుకు ఆదివారం ఖమ్మంలో రాష్ట్రస్థాయి సన్నాహాక సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ సభకు మండలంలోని అన్ని గ్రామాల నుండి ముఖ్య కార్యకర్తలు తరలి రావాలని కోరారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల సమయం దగ్గర పడుతున్నందున సిపిఐ శ్రేణులు ప్రతి గ్రామంలో పార్టీ నిర్మాణాన్ని పటిష్టపరుచుకొని ప్రజలందరి ఆభిష్టం మేరకు సేవా దృక్పథం కలిగిన అభ్యర్థులను ఎంపిక చేయాలని,ఈ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థులను గెలిపించుకుని గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు నిమ్మల రాంబాబు, మండల నాయకులు వేములపల్లి శ్రీనివాసరావు, వజ్జా వాసు, నిట్టా అమృత రావు, కార్యకర్తలు వజ్జా సత్యం, కోరం స్వర్ణలత,సర్ప రాజేష్, బాబురావు, తిరుపతిరావు, భద్యా నాయక్, సోనారి,సురేష్, జోగారావు, భీమా,సుక్కారావు, ప్రసాద్,నిట్టా బాబు, బి మురళి, బి రవి తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి



-మాజీ మండలాధ్యక్షుడు భోగి కృష్ణ

అన్నపురెడ్డిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-మండల కేంద్రంలో త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎంపీటీసీ, జడ్పిటిసి అన్ని స్థానాల్లో గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని చంద్రుగొండ బీజేపీ మాజీ మండలాధ్యక్షుడు భోగి కృష్ణ పిలుపునిచ్చారు. శనివారం ఎంపీటీసీ, జడ్పిటిసి అభ్యర్థుల ఎంపిక కొరకు మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు జుబ్బూరు రమేష్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భోగి కృష్ణ హాజరై మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి జటంగి కృష్ణ. మండల ఉపాధ్యక్షులు యన్నం శ్రీనివాస్. మామిళ్ళపల్లి రమేష్. ప్రధాన కార్యదర్శి నాగల నరసింహారావు. రాచకొండ వెంకటేశ్వరరావు. కార్యదర్శులు మొగిలి రామకృష్ణ. బత్తుల వెంకటరావు. చిన్న అప్పారావు. జుబ్బూరు వెంకటేశ్వరరావు. గా దే సత్యం. రాఘవ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది




భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్



చర్ల,సూర్య (మేజర్ న్యూస్)- మండలపరిధిలోని ఛత్తీస్ ఘడ్ రాష్ట్ర సరిహద్దు గ్రామాలైన బట్టిగూడెం,బత్తినపల్లి, రామచంద్రాపురం గ్రామాలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ శనివారం సందర్శించారు. సిఆర్పిఎఫ్ 141బెటాలియన్ కంపెనీ కమాండర్ సెబాస్టియన్, చర్ల సీఐ రాజు వర్మ, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి ఈ మూడు మావోయిస్ట్ ప్రభావిత గ్రామాల్లోని 120 కుటుంబాలను సందర్శించారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో నివసిస్తున్న ఈ మూడు గ్రామాల ప్రజలకు నెస్లే కంపెనీ వారి సహకారంతో నిత్యావసర వస్తువులను అందించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సారథ్యంలో ఏజెన్సీ ప్రజలకు పోలీస్శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీలకు విద్య, వైద్యం, రవాణా వంటి కనీస సౌకర్యాలను కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు.ఇందులో భాగంగానే జిల్లాలో ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటివరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో నివసించే అదీవాసీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాల అనంతరం పరిసర ప్రాంతాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని, డెంగీ,మలేరియా వంటి విషజ్వరాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అభివృద్ధి నిరోధకులైన నిషేదిత మావోయిస్టులకు ఎవ్వరూ సహకరించవద్దని కోరారు. ప్రత్యక్షంగానైనా, పరోక్షంగానైనా మావోయిస్టులకు సహకరిస్తే,అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొనబడతాయని అన్నారు. మారుమూల ఏజెన్సీ ప్రజలకు నిత్యావసర వస్తువులను అందించడానికి ముందుకొచ్చిన నెస్లే కంపెనీ వారికి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## అదృశ్యమైన బాలుడిని గుర్తింపు

- తల్లిదండ్రులకు అప్పగించిన ట్రాఫిక్ ఏఎస్ఐ
- ఏఎస్ఐకు కృతజ్ఞతలు తెలిపిన తల్లిదండ్రులు, గ్రామస్తులు



చంద్రుగొండ,సూర్య (మేజర్ న్యూస్)- తండ్రి మందలించాడని ఇంట్లో ఎవరికి చెప్పకుండా ఇంటి నుంచి బయటికి వెళ్లిన విద్యార్థి నునావత్ శ్రీధర్ను కొత్తగూడెం ట్రాఫిక్ ఏఎస్ఐ రఫీ చాకచక్యంగా పట్టుకొని తల్లిదండ్రులకు అప్పగించి అందరి మన్ననలను అందుకున్నారు. ఈనెల1వ తేదీన చంద్రుగొండ మండలం అన్నారం తండా గ్రామానికి చెందిన నునావత్ సాయిరామ్ తన కొడుకు కాలేజీకి వెళ్లడం లేదని శ్రీధర్ ను మందలించాడు. దీంతో ఆయన ఇంట్లో ఎవరికి చెప్పకుండా ఇల్లు వదిలిపెట్టి వెళ్లిపోయాడు. రెండు రోజులుగా ఎక్కడ ఆచూకీ తెలవకపోవడంతో పోలీసులు ఆశ్రయించారు. అందులో భాగంగా పోలీసులు కేసు నమోదు చేసి. విద్యార్థి ఫోటోను అన్ని పోలీస్ స్టేషన్లకు పంపారు. దీంతో శుక్రవారం కొత్తగూడెం రైల్వే స్టేషన్ లో ట్రైన్ కోసం ఎదురు చూస్తున్న బాలుడిని గుర్తించిన కొత్తగూడెం ట్రాఫిక్ ఏఎస్ఐ రఫీ విద్యార్థిని గుర్తించి వెంటనే చాకచక్యంగా పట్టుకొని వారి తల్లిదండ్రులకు సమాచారం అందజేసి పోలీసుల సమక్షంలో తల్లిదండ్రులకు అప్పచెప్పారు. బాలుడని చాకచక్యంగా పట్టుకొని తల్లిదండ్రులకు అప్పగించడంలో ఏఎస్ఐ చూపిన చొరవను ఉన్నతాధికారులతో పాటు మండల ప్రజలు ప్రత్యేకంగా అభినందించారు. ఎస్సీ ఎస్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి కేలోత్ శ్రీనివాస్ నాయక్ ఏఎస్ఐ రఫీ నీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయ పార్టీలు ఎన్నికల నిబంధనలు పాటించాలి

- పోటీలో ఉండే అభ్యర్థులు స్థాయికి మించి ఖర్చు చేయరాదు
- బడి గుడి ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఎలాంటి ప్రచారాలు నిర్వహించరాదు
- చంద్రుగొండ ఎంపీడీవో బయ్యారపు అశోక్



చంద్రుగొండ,సూర్య (మేజర్‌న్యూస్)– స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా పాటించాలని మండల ఎన్నికల అధికారి, ఎంపీడీవో బయ్యారపు అశోక్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు, సర్పంచ్, వార్డు స్థానాల ఎన్నికల నిర్వహణపై మంగళవారం అధికారులు, గుర్తింపు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నోటిఫికేషన్ వెలుడినందున అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తన నియమావళిని కచ్చితంగా పాటించాలని తెలిపారు. మండలంలో 1 జడ్పీటీసీ 8 ఎంపీసీటీ స్థానాలు, 14 గ్రామ పంచాయతీలు, 134 వార్డు సభ్యుల స్థానాలు రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల కార్యాచరణ విడుదల చేసిందని తెలిపారు. ఎన్నికల్లో నిలబడే అభ్యర్థులు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మాత్రమే ఖర్చును చేయాలన్నారు. జడ్పిటిసిగా నిలబడే వ్యక్తి రూ 4లక్షలు, ఎంపీటీసీ అభ్యర్థి రూ 1.5 లక్షలు, సర్పంచు రూ 2.5 లక్షలు, వార్డు నెంబర్ రూ 50వేలు ఖర్చు మించరాదన్నారు. అలాగే అభ్యర్థుల నామినేషన్ ఖర్చు జడ్పిటిసి ఎస్టీ అభ్యర్థి రూ 2500, జనరల్ అభ్యర్థి రూ 5000లు, మన వద్ద కేవలం ఎస్టి అభ్యర్థి రిజర్వుడు, ఎంపీటీసీ ఎస్టీ అభ్యర్థి రూ 1250, జనరల్ అభ్యర్థి రూ 2500, సర్పంచ్ ఎస్టి అభ్యర్థి రూ 500, జనరల్ అభ్యర్థి రూ 1000, వార్డు సభ్యుడు ఎస్టి అభ్యర్థి రూ 250, జనరల్ అభ్యర్థి రూ 500 లు నిర్ణయించడం జరిగిందన్నారు. అలాగే ఎన్నికల నియమాలు నిబంధనలు ప్రకారం బడి, గుడి, ప్రభుత్వ కార్యాలయాల వద్ద, ఎలాంటి ప్రచారాలు నిర్వహించ రాదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ పాపారావు, మండల పంచాయతీ అధికారి ఖాన్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసచారి, రాజకీయ పార్టీల నాయకులు దారం గోవిందరెడ్డి, నల్లమోతు రఘుపతిరావు, నల్లమోతు వెంకటనారాయణ, ఎస్.కె ఉమర్, నరుకుల్ల వాసు, భోగి కృష్ణయ్య, చాపలమడుగు రామరాజు, జానకిరాములు, రామిశెట్టి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# బీటెక్ విద్యార్థినికి లాప్ టాప్ అందజేత



ఇల్లందు ఆర్‌సి, సూర్య (మేజర్‌న్యూస్)–పట్టణంలోని ఓ బీటెక్ విద్యార్థినికి మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ సహకారంతో తిరుమల సేవా ఫౌండేషన్ ఫౌండర్ చల్ల తిరుమలరావు శనివారం లాప్ టాప్ ను అందజేశారు. ఖమ్మం సమీపంలోని పొన్నెకల్లులో గల శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్ ఇంజనీరింగ్ కాలేజీలో సీఎస్ఈ ఫైనల్ ఇయర్ చదువుతున్న బత్తుల సాధ్వికకు లాప్ టాప్ అవసరమని దిండిగల రాజేందర్ దృష్టికి తీసుకువెళ్లగా తిరుమల సేవా ఫౌండేషన్ వారితో మాట్లాడి లాప్ టాప్ ఇవ్వడం జరిగింది. ఆసక్తితో చదివి ఉన్నత స్థాయికి చేరాలని వారు ఆకాంక్షించారు. పేద విద్యార్థులకు తమ వంతు సాయం చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల సేవా ఫౌండేషన్ చైర్మన్ రాజు, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు సాయికుమార్, రామ్ లాల్ పాసి తదితరులు పాల్గొన్నారు.

# ఆట పాటలు,సాంస్కృతిక కార్యక్రమాలతో "అమ్మ"నిమ్మజ్జనం

-పేట లో మొత్తం 26 విగ్రహాల నిమజ్జనం ఒకేరోజు
-అంగరంగ వైభవంగా జరిగిన 11రోజుల వేడుక
-భక్తి శ్రద్ధలతో నిమజ్జనం లో కదిలిన ఊరు







**అశ్వారావు పేటటౌన్,సూర్య(మేజర్‌న్యూస్)–** మున్సిపాలిటీ పరిధిలో అంగరంగ వైభవంగా దసరా మహోత్సవాలు జరిగాయి. 11రోజుల పాటు బతుకమ్మ వేడుకలు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు రావణ దహనం తో వేడుక ముగిసి నేడు అత్యంత వైభవంగా నిమ్మజ్జన కాయక్రమం జరిగింది. మొత్తం 26 చోట్ల అమ్మవారి విగ్రహాలు పెట్టీ పేట ప్రజలు వేడుకను చేసారు. ఒకే సారి మొత్తం విగ్రహాలు నిమ్మజ్జననికి కదిలితే ఊరూ మొత్తం ఒకే చోట ఉందా అనేలా చూపరులను అక్కట్టుకున్న సంప్రదాయ కార్యక్రమాలు డప్పుల మోతలతో ఊరంతా మార్మోగిపోయింది. ఛాంబర్ ఆఫ్ కామర్స్ పిలుపుతో మధ్యాహ్నం నుండి దుఃఖానాలు మూసివేసి పెద్ద గుడిగా పేరొందిన కన్యకాపరమేశ్వరి ఆలయం నిమ్మజ్జన వేడుకలలో వ్యాపారులు పాల్గొన్నారు. సాయంత్రం నుంచి అమ్మవారి ఊరేగింపులు డప్పులు, డీజేలతో ఉత్సాహంగా సాగి పట్టణ వీధులు రద్దీగా మారాయి. మహిళలు పూలకలశాలు ఎత్తుకుని నడిచారు, యువత డీజే నృత్యాలతో సందడి సృష్టించింది. ప్రతి విగ్రహాన్ని రంగురంగుల అలంకరణలతో అలంకరించిన ట్రాక్టర్లపై ప్రదర్శించారు. నిమ్మజ్జనం సందర్భంగా పోలీస్, మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో భద్రతా చర్యలు కట్టుదిట్టం చేశారు. ముఖ్య చెరువులో నిమ్మజ్జన కార్యక్రమం సక్రమంగా పూర్తయింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు పర్యవేక్షణ చేశారు. పట్టణ ప్రజానీకం దసరా ఉత్సవాలను కుటుంబసభ్యులతో కలిసి ఘనంగా జరుపుకున్నారు. పట్టణం మొత్తం పండగ వాతావరణంలో తేలిపోయింది. అమ్మవారి నిమ్మజ్జనం ప్రశాంతంగా ముగిసింది.

# అకాల వర్షాలతో రైతులు ఆందోళన

– చేతికొచ్చిన పత్తి పంటలకు తీవ్ర నష్టం



చంద్రుగొండ,సూర్య (మేజర్‌న్యూస్)–అకాల వర్షంతో మండల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శనివారం మండల వ్యాప్తంగా కురిసిన భారీ వర్షానికి చేతికొచ్చిన పంటలు ఆగమై పోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే సరైన టైంలో యూరియా దొరకక అనేక అవస్థలు పడి పంటలను కాపాడుకుంటూ వస్తున్న రైతులకు అకాల వర్షాలు రైతుల పాలిట శాపంగా మారాయి. ముఖ్యంగా మండల వ్యాప్తంగా పత్తి పంటను రైతులు విస్తారంగా సాగు చేశారు. ఇప్పుడిప్పుడే చేతికొస్తున్న పత్తి పంట అకాల వర్షానికి పూర్తిగా నేలరాలింది. అలాగే మొక్కజొన్న, వరి, వంగడాలు పూర్తిగా వంగిపోతున్నాయి. అధిక వర్షాలతో మిరప తోటలకు తెగుళ్లు వస్తాయేమోనని రైతుల ఆందోళన చెందుతున్నారు. ఈ ఏడాది అధిక వర్షాలతో పాటు అకాల వర్షాలు రైతులను ఆగమాగం చేస్తున్నాయి.

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న డి.సి.సి.బి డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య

అశ్వాపురం, సూర్య (మేజర్‌న్యూస్)– మండలకేంద్రంలో శ్రీ కోదండరామ ఆలయ ప్రాంగణంలో శ్రీదేవి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటుచేసిన అమ్మవారి పూజా కార్యక్రమంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో మండల ప్రజలు ఆయు ఆరోగ్యాలతో, సిరి సంపదలతో కలిగి ఉండాలని కోరారు. ప్రతి ఏటా భక్తిశ్రద్ధలతో అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఆలయ కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత, కొర్లకుంట్ల కోటేశ్వరరావు, ముత్తినేని శ్రీనివాస్, కొండలరావు, రాధాకృష్ణ, అయోధ్య రామయ్య, ఆలయ కమిటీ వారు పాల్గొన్నారు.



# ఆపరేషన్ కగార్ పేరుతో గిరిజన ప్రజలను అడివికి దూరంచేసే కుట్రలు మానుకోవాలి

-స్థానిక సంస్థల ఎన్నికలలో సీపీఐ సత్తా చాటుదాం.
-ఖమ్మంలో జరిగే సీపీఐ శతపసంతాల వేడుకల సన్నాహక సమావేశాన్ని జయప్రదం చేయండి.
-సీపీఐ కార్యకర్తలను కంటికిరెప్పల కాపాడుకుంటాం.
-సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా



గుండాల, సూర్య(మేజర్‌న్యూస్)– ఆపరేషన్ కగార్ పేరుతో గిరిజనులను అడవికి దూరం చేసే కుట్రలను మానుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా అన్నారు. శనివారం మండల కేంద్రంలో సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 24 సంవత్సరాలుగా గుండాలలో సిపిఐ పార్టీ ప్రజల పక్షాన ఉందని, గిరిజన ప్రాంతం అయినటువంటి గుండాలలో పోడు భూములకు పట్టాలిపించడంలో ఎనలేని కృషిచేసిన చరిత్ర సిపిఐకి ఉందని, భారతదేశంలోనే 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ సిపిఐ అని కొనియాడారు. సిపిఐ పార్టీకి చెందిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు. ఎన్నికల నేపథ్యంలో పోటీలో ఉండే ప్రతి సిపిఐ అభ్యర్థిని గెలిపించాలని గెలుపులో భాగంగా ప్రతి కార్యకర్త ఎన్నికలకు సంసిద్ధం అవ్వాలని కోరారు. డిసెంబర్ 26న ఖమ్మంలో పెద్ద ఎత్తున జరిగే శతజయంతి ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. సిపిఐ పార్టీ చేసే కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ రాజకీయ పార్టీల నుంచి మోకాళ్ళ సమ్మయ్య (కుమార్), ఎస్కే సాహెబ్ ఇరువురి సారథ్యంలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి 30 కుటుంబాలు జిల్లా కార్యదర్శి సాబీర్ పాష చేతుల మీదుగా సిపిఐ లో చేరడం జరిగింది. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు సరిరెడ్డి పుల్లారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య, ఉప్పుశెట్టి రాహుల్, నాయకులు వాగబోయిన రమేష్, కొమరం హనుమంతు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్కే షాహిద్, గడ్డం శ్రీనివాస్, ఎస్కే సమీర్, బచ్చల రామయ్య, లక్ష్మయ్య,దశరథి, రవివర్మ, వినయ్ షబ్బీర్, హరీష్, ప్రణయ్, విక్రం, నరేందర్ పాల్గొన్నారు.



# జాతీయ స్థాయిలో సత్తా చాటిన పల్లవి

## ప్రత్యేకంగా అభినందించిన ఉప ముఖ్యమంత్రి





**ఖమ్మం (సూర్య బ్యూరో):** ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ లో సత్తా చాటిన ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామానికి చెందిన తాల్లూరి పల్లవిని చూసి ఖమ్మం జిల్లా మొత్తం గర్విస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. జిల్లాకు చెందిన బిడ్డ జాతీయ స్థాయిలో సత్తా చాటడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ప్రొగ్రామింగ్ అసిస్టెంట్ విభాగంలో జాతీయ స్థాయిలో టాపర్ గా నిలవడం మనందరికీ గర్వకారణం అని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన కౌశల్ దీక్షాంత్ సమారోహ్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా పల్లవి శనివారం జాతీయ అవార్డును స్వీకరించడం సంతోకరమని అన్నారు. తాల్లూరి పల్లవిని ఆదర్శంగా చేసుకుని యువత ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, శాస్త్రసాంకేతిక రంగాల్లో తమ ప్రతిభను చాటాలని ఉప ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తాల్లూరి పల్లవి తల్లిదండ్రులు తల్లూరి రవి, అజితలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రత్యేకంగా అభినందించారు.

# జాతీయ స్థాయిలో సత్తా చాటిన పల్లవిని అభినందించిన మంత్రి తుమ్మల



**ఖమ్మం (సూర్య బ్యూరో):** ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ లో సత్తా చాటిన ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామానికి చెందిన తాల్లూరి పల్లవిని చూసి ఖమ్మం జిల్లా మొత్తం గర్విస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. జిల్లాకు చెందిన బిడ్డ జాతీయ స్థాయిలో సత్తా చాటడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ప్రొగ్రామింగ్ అసిస్టెంట్ విభాగంలో జాతీయ స్థాయిలో టాపర్ గా నిలవడం మనందరికీ గర్వకారణమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన కౌశల్ దీక్షాంత్ సమారోహ్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా పల్లవి శనివారం జాతీయ అవార్డును స్వీకరించడం సంతోకరమని అన్నారు.



తాల్లూరి పల్లవిని ఆదర్శంగా చేసుకుని యువత ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, శాస్త్రసాంకేతిక రంగాల్లో తమ ప్రతిభను చాటాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తాల్లూరి పల్లవి తల్లిదండ్రులు తల్లూరి రవి, అజితలను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించారు.

# పల్లవికి జాతీయ అవార్డు

### -బి.జే.పి జిల్లా అధ్యక్షులు నెల్లూరి అభినందన



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామానికి చెందిన యువతి తాళ్లూరి పల్లవి జాతీయ స్థాయిలో ప్రతిభ చాటడం ఖమ్మం జిల్లాకు గర్వకారణమని బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అభినందించారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ విభాగంలో ఆల్ ఇండియా ట్రేడ్ టాపర్ గా నిలిచిన పల్లవి, న్యూ ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో శనివారం జరిగిన కౌశల్ దీక్షాంత్ సమారోహ్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా జాతీయ అవార్డు స్వీకరించింది.ఈ సందర్భంగా కోటేశ్వరరావు ఓ ప్రకటనలో మాట్లాడుతూ, “గ్రామీణ ప్రాంతం నుండి వచ్చిన పల్లవి దేశ స్థాయిలో ఇంత గొప్ప గుర్తింపు పొందడం స్థానిక యువతకు ప్రేరణ కలిగించే విశేష ఘనత” అని పేర్కొన్నారు.పల్లవిని మాత్రమే కాకుండా, ఆమె విజయానికి తోడ్పడిన తల్లిదండ్రులు తాళ్లూరి రవి, అజిత దంపతులను కూడా ఆయన అభినందించారు.

# ప్రతీ పంచాయతీ పై కాంగ్రెస్ జెండా ఎగరాలి

### -వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ప్రతీ పంచాయతీ లో కాంగ్రెస్ జెండా ఎగరాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు సూచించారు.మండలం లోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్ ముఖ్యకార్యకర్తల సమావేశం ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సర్పంచ్, ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికలలో భారీ మోజార్టీతో కాంగ్రెస్ ను గెలిపించాలని పిలుపునిచ్చారు. నాయకుల మధ్య అభిప్రాయబేదాలు ఉన్నప్పటికీ కాంగ్రెస్ విజయం ఒక్కటే ఏజెండా కావాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం తదితర పథకాలతో ప్రజలకు అన్ని విధాలు గా ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. మంత్రి శ్రీనివాసరెడ్డి చోరవ తో అన్ని గ్రామాలలో అభివృద్ధి పరుగులు పెట్టిస్తుందని అన్నారు.ఈ సమావేశంలో మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.మంగాపురం తండాలో కాంగ్రెస్ అభ్యర్థుల ప్రకటనతో సంబరాలు నిర్వహించారు. సర్పంచ్ అభ్యర్థిగా భూక్య గోబ్రియా, ఎంపీటీసీ అభ్యర్థిగా తేజావత్ విజయాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ దీరావత్ బాలాజీ, కోటేశ్వరరావు,ధరావత్ రాధాకృష్ణమూర్తి,భూక్య రాజా,శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలయపాలెం మండలం జడ్పిటిసి గా మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ లో ఉన్నవారికి కేటాయించాలి....

### - పాలేరు నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గుగులోత్ మోహన్



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ విద్యార్థి సంఘం ఉపాధ్యక్షులుగా విద్యార్థుల సమస్యలపై గత పది సంవత్సరాలలో అలుపెరుగని పోరాటం చేసి గత టిఆర్ఎస్ ప్రభుత్వం పై అనేక ధర్నాలు చేసి విద్యార్థులకు అండగా ఉన్న అలాగే కాంగ్రెస్ పార్టీ ఏ పిలుపు ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని నా వంతుగా మండలంలో ఉన్న ప్రతి కార్యకర్తను కలుపుకొని ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేశాను కాంగ్రెస్ పార్టీ సభ్యత్వాన్ని గ్రామ గ్రామానికి వెళ్లి ప్రతి గ్రామంలో సభ్యత్వాలు చేశాను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పైన గత ప్రభుత్వం అక్రమ కేసులు పెడితే వారికి అండగా ఉన్నాను... ప్రతి కార్యకర్త ధైర్యంగా ఉండాలి వచ్చేది మన ప్రభుత్వం అని ఎవరు భయపడాల్సిన అవసరం లేదు కార్యకర్తలకు మనో ధైర్యాన్ని నింపాను మండలంలోని ప్రతి గ్రామంలో ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలతో నాయకులతో నాకు మంచి సంబంధాలు ఉన్నాయి...రాహుల్ గాంధీ సందేశాన్ని గ్రామ గ్రామాన వివరించాను అప్పటి టిపిసిసి ప్రెసిడెంట్ అయిన రేవంత్ రెడ్డి మరియు సీఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్క సందేశాలను గ్రామ గ్రామాన తీసుకెళ్ళాను మరియు సీఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాద యాత్రలో నా వంతుగా పాల్గొన్నాను నేను కాంగ్రెస్ పార్టీ ఏ పిలుపు ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ వాదిగా నా వంతు చేశాను నేను తిరుమలాయపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా నన్ను నియమించాలని సిఎల్పి లీడర్ మల్లు భట్టి విక్రమార్క కి మరియు అప్పటి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ కి మరియు కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ కి వినతి పత్రాన్ని అందజేశాను మా మండల కాంగ్రెస్ నాయకులు అందరూ కూడా నాకు అండగా నిలబడ్డారు... రాహుల్ గాంధీ సందేశాన్ని గ్రామ గ్రామాన హత్ సే హత్ జోడో ద్వార ప్రజల్లో తీసుకెళ్ళాను పార్టీ నిర్మాణం కోసం పార్టీ లైన్లో పనిచేస్తున్న నాకు అధిష్టానం గుర్తించి ఈసారి తిరుమలయపాలెం మండలం జడ్పిటిసిగా మా అమ్మగారు అయినా గుగులోత్ సుగుణ గారిని నియమించాలి అని అధిష్టానాన్ని కోరుతున్నాను.... లేదా మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన కార్యకర్తలను గుర్తించి వారిలో ఒకరికి జెడ్పిటిసి గా అవకాశం ఇవ్వాలి అని అధిష్టానాన్ని కోరు తున్నాను.. ఇలా చేయడం ద్వారా పార్టీ పైన జండా మోసిన కార్యకర్తలకు మరింత ఉత్సాహం పెరిగి పార్టీ కోసం పార్టీ పునర్నిర్మానం కోసం పనిచేస్తారు.

# కష్టాలను అధిగమించిం..లక్ష్యాన్ని సాధించాను

### -గ్రూప్ వన్ అధికారి ప్రమోద్ ను అభినందించిన సృజన.



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** సివిల్స్ పరీక్షలకు సిద్దమవుతున్న సమయంలో ఢిల్లీలో జరిగిన ప్రమాదంలో కాలికి గాయమై కోలుకోవడానికి నాలుగేళ్ళు పట్టింది.జీవితంలో ఎదురయ్యే సవాళ్ళను ఎదుర్కొంటూనే గ్రూప్ వన్ పరీక్షలు రాసి మెడికల్ అండ్ హెల్త్ అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా ఎంపిక అయ్యాను.పోటీ పరీక్షలే కాదు,జీవితంలో ఎదురయ్యే పరీక్షలను తట్టుకొని నిలబడ గలిగినపుడే మనం అనుకున్న లక్ష్యాన్ని సాధించగలం...అని ప్రమోద్ సాయి అన్నారు.లక్ష్య సాధన వెనుక తన తల్లి ఉపాధ్యాయిని సుదర్శనమ్మ,కుటుంబ సభ్యులు,శ్రేయోభిలాషుల ప్రోత్సాహం ఉందని అన్నారు. గ్రూప్ వన్ అధికారిగా నియామకం పొందిన ప్రమోద్ సాయిని శనివారం సత్తుపల్లిలో సృజన సాహితీ సమాఖ్య అభినందించింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సృజన నిర్వాహకులు మాట్లాడుతూ ప్రమోద్ సాధించిన విజయం నేటి తరానికి స్ఫూర్తిని కలిగిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రమోద్ ను శాలువా,జ్ఞాపికలతో సత్కరించారు.సృజన అధ్యక్ష, కార్యదర్శులు గట్టె వాసు.జి.రామకృష్ణ లతో పాటు నిర్వాహకులు మధుసూదన రాజు,పసుపులేటి నాగేశ్వరరావు,సత్యనారాయణ, నరసింహారావు, అవినాష్ ,సంతోష్, ఆషా స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ రామిశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంకండి...

**– బిఆర్ఎస్ శ్రేణులకు దిశా నిర్దేశం చేసిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, మధిర నియోజకవర్గం ఇంచార్జ్ లింగాల కమల్ రాజ్**



**మధిర సూర్య మేజర్ న్యూస్**

స్థానిక సంస్థల ఎన్నికల కోసం పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని, శనివారం స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయిలో ముఖ్య కార్యకర్తలతో ఏర్పాటుచేసిన సమావేశంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మధిర నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ లింగాల కమల్ పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కమల్ రాజ్ మాట్లాడుతూ.. సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీ, వార్డు సభ్యులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని పేర్కొన్నారు. అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఎందుకు నెరవేర్చడంలేదో.. ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామస్థాయిలో నాయకత్వంతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసుకొని స్థానిక ఎన్నికల నిర్వహణపై సమగ్రంగా చర్చించుకోవాలని సూచించారు. స్థానిక ఎన్నిక నిర్వహణకు గ్రామస్థాయిలో ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మధిర మండల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని

**ఎమ్మెల్యే మాలోత్ రాందాసు నాయక్**

**సూర్య మేజర్ న్యూస్ వైరా టౌన్:-**





ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికలపై నియోజకవర్గస్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశం నిర్వహించారు సమావేశంలో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని తెలిపారు రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల సంక్షేమం కోసం సంక్షేమ పథకాలు అందించారని తెలిపారు ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు రైతుల సంక్షేమం కోసం రైతు రుణమాఫీ మహిళలకు ఉచిత బస్సు ఉచిత విద్యుత్తు రైతులకు రైతుబంధు వృద్ధులకు వికలాంగులకు పెన్షన్లు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వనీ దేనని అన్నారు జడ్పిటిసి ఎంపీటీసీ అభ్యర్థుల ఎంపికపై ముగ్గురు వ్యక్తుల పేర్లు పీసీసీ కమిటీకి పంపించడం జరుగుతుందని తెలిపారు పిసిసి ఇచ్చిన ఆదేశాలు మేరకు టికెట్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పార్టీ నాయకులు కట్లా రంగారావు బొర్రా రాజశేఖర్ శీలం వెంకట నర్సిరెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# ఐద్వా వైరా డివిజన్ మహాసభను జయప్రదం చేయండి

**–ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ.**

**వైరా సూర్య ఆర్సీ:బు**



అక్టోబర్ 6వ తేదీ సోమవారం ఉదయం 10:00 గంటలకు వైరా మండలం రెబ్బవరం గ్రామంలో జరిగే అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) వైరా డివిజన్ మహాసభను జయప్రదం చేయాలని ఐద్వా ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక బోడేపూడి భవనంలో ఐద్వా వైరా పట్టణ కమిటీ సమావేశం ఐద్వా పట్టణ నాయకులు కంసాని మల్లికాంబ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సంఘం జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ మాట్లాడుతూ మహిళలను ద్వితీయ శ్రేణి పౌరులుగా భావించే మనువాదాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తూ మహిళలను వంటింటికి పరిమితం చేయాలని ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. బిజెపి ప్రధాని నరేంద్ర మోడీ అనుసరిస్తున్న మహిళా వ్యతిరేక విధానాలను మహిళలందరూ ఐక్యంగా ప్రతిఘటించాలని కోరారు. మహిళల హక్కులు, భద్రత కోసం, మహిళల స్వేచ్ఛా, సమానత్వం, సౌభ్రాతృత్వం కోసం ఐద్వా నిరంతరం విస్తృతంగా పోరాటాలు చేస్తుందని తెలిపారు. ఐద్వా నిర్వహించే పోరాటాలతో మహిళలందరూ కలిసి రావాలని కోరారు. వైరా డివిజన్ మహాసభలో ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి బుగ్గవీటి సరళ, రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మెరుగు రమణ, బండి పద్మ పాల్గొంటారని తెలిపారు. వైరా నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రతినిధులు సకాలంలో హాజరై మహాసభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, ఐద్వా జిల్లా నాయకులు గుడిమెట్ల రజిత, పట్టణ నాయకులు బొంతు సమత, చింతనిప్పు సులోచన, భూక్యా విజయ, మాడపాటి సుజాత, బత్తుల ప్రమీల, చావా కళావతి, బందెల అమృతమ్మ, తాటి కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# మరమ్మత్తులు చేసేదెవరు?.

**-పాలడుగులో నిరుపయోగంగా మారిన చేతి పంపు**

**వైరా రూరల్(అక్టోబర్ 04):-**



ప్రజల దాహార్తి తీర్చేందుకు ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాల్లో నీటి లభ్యత ఉన్న ప్రాంతాల్లో చేతిపంపులు ఏర్పాటు చేశాయి. వీటి ద్వారా ప్రజలకు కొంతవరకు నీటి సమస్య తీరింది.

ఈ చిత్రంలో కనిపిస్తున్న చేతిపంపు వైరా మండలంలోని పాలడుగు గ్రామంలో తొమ్మిదో వార్డు లో ఆవార్డు మాజీ మెంబర్ మోదుగు మురళి ఇంటి దగ్గర ఉన్నది. గతంలో ఎంతోమంది దాహార్తి తీర్చిన ఈ చేతిపంపు ప్రస్తుతం నిరుపయోగంగా మారి 8 నెలలు అవుతుందని స్థానికులు చెబుతున్నారు. పంచాయతీ అధికారులకు వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడంలేదని వార్డు ప్రజలు వాపోతున్నారు. కొన్ని సంవత్సరాలుగా నీరు పుష్కలంగా లభిస్తుండగా ఇంటింటికి తాగునీరు సరఫరా చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. పైపులైన్ల లీకేజీ, తదితర సమస్యల కారణంగా నెలలో పలుమార్లు నీటి సమస్య ఉంటుందని, ఈ చేతిపంపున వినియోగంలోకి తీసుకొస్తే ఆ కొంత సమ స్య కూడా ఉండదని ప్రజలు భావిస్తున్నారు. ఆదిశగా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకొని మరమ్మత్తులు చేయించాలని కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి వేము కిరణ్ కుమార్ ని వివరణ కోరదామని సూర్య ప్రతినిధి ఫోన్ ద్వారా సంప్రదించగా ఫోన్ లిఫ్ట్ చేయలేదు.

# వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత

**– ఘనంగా 71వ వన్యప్రాణి సప్తాహ వారోత్సవాలు**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**






మానవ జీవిత మనుగడకు, జీవనగమన సమతుల్యతకు అడవులు, వన్యప్రాణులు దోహదపడతాయని వన్యప్రాణుల సంరక్షణకు పాటుపడాలని తల్లాడ రేంజ్ అధికారిని ఉమా తెలిపారు. 71వ వన్యప్రాణి సప్తాహ వారవత్సవాల ను పెనుబల్లి మండలం తాళ్లపెంటలో ఘనంగా నిర్వహించారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో తాళ్లపెంట గ్రామంలో గ్రామస్తులకు శనివారం అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్ ఆర్ వో ఉమా... మాట్లాడుతూ వన్యప్రాణులతోనే పర్యావరణం సమతుల్యంగా ఉంటుందన్నారు . అడవుల సమతుల్యంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని తెలిపారు.

పర్యావరణాన్ని మెరుగుపరచడానికి మొక్కలు నాటే కార్యక్రమాలు విరివిగా చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సురేష్ ఎఫ్ ఎస్ ఓ కాలు, ఎఫ్ బి ఓ లు సమత, లావణ్య , భరత్, వీరభద్రం, నాగరాజు స్థానికులు పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ సంబరాలు



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

దసరా అంటే ఇష్టపడని వారంటూ ఉండరు ఎందు కంటే కులమత బేధాలు లేకుండా చిన్న పెద్దలు అందరూ కలిసి ఒకచోట కూడుకొని ఒకే కుటుంబంలో కూడుకొని కలయితే దసరా వేడుక. మండల పరిధిలో బేతుపల్లి గ్రామంలో వడ్లపూడి వారి వీధిలో ఏర్పాటు చేసినటువంటి బతుకమ్మ వేడుకకు లో అన్ని వర్గాలు కులమత బేధాలు లేకుండా అందరు పాల్గొని ఈ బతుకమ్మ వేడుకను ఘనంగా నిర్వహించారు .ఈ నవరాత్రి వేడుకలలో అన్ని రకాల రంగురంగుల పూలను స్వీకరించి బతుకమ్మలు పేర్చి మేళతాళాలతో కోలాటాలతో ఊరేగింపులతో బతుకమ్మను సాగనంపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయ దయానంద్ పాల్గొని బతుకమ్మ ఆడి అందరు మన్నెల్ని పొందిన ఎమ్మెల్యే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని ఏ కార్యక్రమానికి పిలిచినా ఇట్టే వచ్చే మా సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయ దయానంద్ కు ప్రత్యేకమైన అభినందనలు తెలియజేస్తూ దసరా శుభాకాంక్షలను బేతుపల్లి గ్రామ ప్రజలు తెలియజేశారు. ఎమ్మెల్యే మట్టా రాగమయ వచ్చిన తర్వాత ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని అక్కడ గ్రామ ప్రజలు కొనియాడారు.

# ప్రతి మనిషి మానసిక ఒత్తిడి జయించాలి

-స్థిరంగా మనసు ఉంచుకోవాలి
-మానసిక ఆరోగ్యం శ్రేయస్సు ముఖ్యం
-డాక్టర్ కాపామురళీకృష్ణ

సూర్య మేజర్ న్యూస్ వైరా టౌన్:-

వైరా లయన్స్ క్లబ్ మరియు గ్రేట్ విజన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా 320 %జు% పిలుపుమేరకు మానసిక ఆరోగ్యం మరియు శ్రేయస్సు సేవా కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్.ఏ కేసింగ్ ఆదేశాల మేరకు తొమ్మిది రోజుల పాటు జరిగే కార్యక్రమాన్ని శనివారం లయన్స్ ఐ హాస్పిటల్ నందు ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. వైరా క్లబ్బుల అధ్యక్షులు వై బుచ్చి రామారావు జాల పుల్లారావు తో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడుతూ ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న మానసిక ఒత్తిడి జయించడం కోసం వ్యాయామంతో పాటు వాకింగ్ యోగ ప్రతి మనిషికి ఎంతో ఉపయోగపడుతుందని ప్రతి ఒక్కరు ఆరోగ్యం ఆ విషయం పెంపొందించడం కోసం నియమ నిబంధనలు పాటిస్తూ ఆహార నియమాలతో ఆరోగ్యమైన జీవితం పాటించాలని తెలిపారు. తలకు మించిన ఆలోచన చేస్తూ మనిషి ఏ అవస్థలో ఉన్న సరే దానిని నిజమైన భ్రమింప చేస్తూనే ఉంటుందని అందుకే మనసుకు నిరంతర శిక్షణ అవసరమని పదిమందిలో ఉండి కూడా ఒంటరిగా ఉన్నట్టే ఉండగలగాలని అన్నారు ఒంటరిగా ఉంటూ కూడా తన చుట్టూ పదిమంది ఉన్న భావనలకు ప్రతి మనిషి రాగలరనిప్రతి మనిషి వెతుక్కునేది మనసు ప్రశాంత కోసమే అయితే అందరికీ ఒక విషయం ప్రశాంతత ఇవ్వదని మనిషి వయసు అభిరుచును బట్టి కూడా మారుతుందని అన్నారు.చిన్న వయసు వారికి ఆటలు ఆనందం కలిగిస్తాయని ఇక యువతకు మెలోడీ సంగీతం మంచి సినిమాలు కొత్త





ప్రదేశాలు సందర్శన ఉత్సాహం ప్రశాంతతనిస్తాయని తెలిపారు. ప్రతి మనిషి మంచి హాబీలు అలవర్చుకొని పుస్తక పఠనం మీ కంటూ కొంతమంది మిత్రులు పెట్టుకోవాలి మంచి పోషకాహారంతో మంచి జీవన విధానం కొనసాగించాలని అన్నారు స్థిరంగా స్పష్టంగా మనసు ఉంచడం మానసిక ఆరోగ్యమని స్థిరమైన ఆలోచనలతో మానసిక ఆరోగ్యం శ్రేయస్సు లభిస్తాయని అన్నారు ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు లయన్స్ క్లబ్బుల సెక్రటరీలు చెరుకూరి శ్రీనివాసరావు గంగవరపు కిషన్ రాయి కోశాధికారి గద్దె నీరజ డాక్టర్ రవి చంద్ర లయన్స్ ఐ హాస్పిటల్ కాంపౌండర్లు తదితరులు పాల్గొన్నారు

# పెనుబల్లి ముత్యాలమ్మ ఆలయానికి రూ.25 వేలు విరాళం

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....



పెనుబల్లి మండలం పెనుబల్లి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయానికి విరాళంగా అందించారు. పెనుబల్లి గ్రామానికి చెందిన బొర్రా నాగేశ్వరావు,వెంకటలక్ష్మి అల్లుడు,కుమార్తె, ఇరువూరి రాఘవేంద్ర, సాయి నవ్య శ్రీ దంపతులు ఆలయంలో భోజనం చేసేందుకు అవసరమైన టేబుల్ ల కోసం 25116/- విరాళంగా ఆలయ కమిటీకి అందించారు. సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంబులెన్సు వాహనాలకు ఆయుధ పూజ

-కదిలే సంజీవినీలు అంబులెన్స్ వాహనాలు



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

ప్రజలకు ఆరోగ్య సమస్యలు ఎదురైనా... గర్భిణీ సేవలు,రోడ్డు ప్రమాదాలు జరిగిన క్షణాల్లోనే ప్రమాద స్థలికి చేరుకుని అత్యవసర వైద్య అందిస్తూ...అవసరమైన ఆసుపత్రికి చేర్చుతూ ప్రజలు ప్రాణాలను కాపాడుతున్నాయి కదిలే సంజీవినీలు అంబులెన్స్ వాహనాలు. పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రిలోని 108, ఇతర అంబులెన్స్ వాహనాల డ్రైవర్లు, టెక్నీషియన్స్ విజయ దశమి దసరా పండుగ దర్భంగా అంబులెన్సు వాహనాలకు ఆయుధ పూజలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన వైద్యులు డాక్టర్ కిరణ్ కుమార్ ఆయుధ పూజను ప్రారంభించి 108,104, వాహనాల టెక్నీషియన్స్, డ్రైవర్లకు, సిబ్బందికి విజయ దశమి శుభాకాంక్షలు తెలియజేసారు. వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రంజిత్ కుమార్, డాక్టర్ స్రవంతి, కుటుంబరావు, షేక్ పాషా, రామకృష్ణ, సైదా, బన్నే రమేష్, జెజ్జరపు రమేష్, మహేందర్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ, మున్సిపల్ వర్కర్ల వేతనాలు చెల్లించాలని సబ్ కలెక్టర్కు ఏఐటీయూసీ వినతి

-మాపై జాలి చూపండి సారూ
-ఏఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు.

కల్లూరు సూర్య టౌన్ న్యూస్ అక్టోబర్ 3 :

పెండింగ్ లో ఉన్న గ్రామ పంచాయతీ, మున్సిపల్ వర్కర్ల వేతనాలను చెల్లించాలని ఏఐటియుసి ఆధ్వర్యంలో శనివారం కల్లూరు సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు మాట్లాడుతూ గత ఐదు నెలల నుండి పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు చెల్లించకపోతే వారి కుటుంబాలను ఏ విధంగా పోషించుకోవాలో చెప్పాలని ఆయాన ప్రశ్నించారు. కల్లూరు మండలంలో తొమ్మిది గ్రామ పంచాయతీలకు స్పెషల్ అధికారులు లేనందున బడ్జెట్ వచ్చినా కానీ ఇంత వరకు పంచాయతీ కార్మికులకు వేతనాలు ఇవ్వలేదన్నారు. ఇది కేవలం అధికారుల నిర్లక్ష్యమేనని ఆయన అభిప్రాయపడ్డారు.కల్లూరుమండల పరిధిలోని పేరువంచ, ముగ్గు వెంకటాపురం, కొర్లగూడెం, చిన్నకోర ుకొండి, తెలగవరం, మర్లపాడు లక్ష్మీపురం ,లింగాల, యర్రబోయినపల్లి తదితర గ్రామ పంచాయతీలకు తక్షణమే స్పెషల్ ఆఫీసర్లను నియమించి కార్మికులకు రావాల్సిన మూడు నెలల వేతనాలని చెల్లించాలన్నారు. కల్లూరు మున్సిపాలిటీ ఏర్పడి ఐదు నెలలు కావస్తున్న ఇంతవరకు కార్మికులకు వేతనాలు చెల్లించలేదన్నారు. వాస్తవానికి కల్లూరు



మున్సిపాలిటీగా ఏర్పాటు చేస్తూ జీవో విడుదల చేసిన రోజునే గ్రామ పంచాయతీ నుండి కార్మికులను మున్సిపాలిటీలోకి సరెండర్ , పన్నులు కూడా మున్సిపాలిటీ గానే వసూలు చేశారని కానీ కార్మికుల వేతనాలు మాత్రం చెల్లించకపోవడం ఏమిటని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు. వెంటనే కల్లూరు మున్సిపాలిటీ కార్మికులకు రావలసిన ఐదు నెలల వేతనాల్ని చెల్లించాలని ఆయన ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ కు విన్నవించారు. హిందువుల పెద్ద పండుగ అయిన దసరా పండుగకు వేతనాలు ఇవ్వలేదని త్వరలో వచ్చే దీపావళి పండుగ కైనా వేతనాలు వేయాలని ఆయన ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ని కోరారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గాదే లక్ష్మీనారాయణ ఉపాధ్యక్షులు వేము రాంబాబు, జిల్లా నాయకులు దామాల దయాకర్, గ్రామ పంచాయతీ యూనియన్ నాయకులు మాగంటి రాజశేఖర్, జానుపాటి మల్లేష్, బానోతు రమేష్ మున్సిపల్ యూనియన్ నాయకులు కృష్ణమూర్తి, ఎస్.డి వజీర్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు

## అభినందనీయం:- వైరా ఎస్సై పి రామారావు





వైరా రూరల్(సూర్య న్యూస్):-అక్టోబర్ 04 ఆలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని వైరా ఎస్సై పి రామారావు అన్నారు. శనివారం మండల పరిధిలోని విప్పలమడక గ్రామంలో రామలింగేశ్వర స్వామి ఆలయం లో ఏర్పాటుచేసిన నాలుగు సీసీ కెమెరాలు వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుండీ దొంగతనాలు,అపవిత్రత వంటి సంఘటనలను నిరోధించడానికి,భక్తుల భద్రతను మెరుగుపరచడానికి, ఆలయాలు సురక్షితంగా ఉండడానికి సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై పవన్ కుమార్,ఆలయ ఈవో,చైర్మన్, గ్రామస్తులు కృష్ణారావు,ప్రసాద్, మాజీ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడే ఐద్వా డివిజన్ మహాసభ...

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :

ఖమ్మం రూరల్ మండలంలోని ఏం.వెంకటాయపాలెంలో నేడు జరిగే ఐద్వా ఐదవ డివిజన్ మహాసభను జయప్రదం చేయాలని సంఘం రూరల్ మండల అధ్యక్ష,కార్యదర్శులు ఏటుకూరి పద్మ,పెండ్యాల సుమతి అన్నారు. మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ మండలంలోని ఎంవీ పాలెం,తెల్దారు పల్లి,పొన్నెకల్లు,తల్లంపాడు, కాచిరాజు గూడెం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ మహాసభలో మహిళ సమస్యలపై చర్చిస్తామన్నారు.



రోజురోజుకీ మహిళలపై దాడులు,హత్యలు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆయా ప్రజా సంఘాల నాయకులు పాపిట్ల సత్యనారాయణ, వడ్లమూడి నాగేశ్వరరావు, ఏపూరి వర కుమార్, వడ్లమూడి మంగయ్య, ఏటుకూరి ప్రసాదరావు, మడిపల్లి వెంకన్న,పొన్నం వెంకటరమణ,వరగాని మోహన్ రావు,పల్లె శ్రీనివాసరావు,యామిని ఉపేందర్,వట్టికోట నరేష్,వరగాని మోహన్ రావు,వెంకటేశ్వరరావు, పొన్నం భాస్కరరావు, కారుమంచి గురవయ్య,పొన్నం మురళి పాల్గొన్నారు.

# స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలి

**– ఖమ్మం జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామ పరిధిలోని సుశీ ప్రైవేట్ సింగరేణి క్యాంపు నందు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ వారి కార్యకర్తలతో స్థానికులకు ఉద్యోగాల కోసం ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. సుశీ క్యాంపు నందు స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వకుండా జార?ండ్, బీహార్ మరియు ఇతర రాష్ట్రాల వారికి ఉద్యోగాలు ఇస్తూ స్థానికులకి, భూమి కోల్పోయిన వారికి, ఎఫెక్టెడ్ గ్రామాల వారికి ఉద్యోగాలు ఇవ్వకపోవడంతో పెద్ద ఎత్తున జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ కి వినతులు రావడంతో శనివారం నాడు సంఘ కార్యకర్తలతో సుశీ క్యాంప్ ఆవరణానికి వెళ్లి ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. సుశీ క్యాంపు మేనేజర్ కొమరయ్యకు వారం రోజులు గడువు ఇస్తున్నట్టు, ఈ గడువు లోపు క్యాంపులో ఉద్యోగం చేస్తున్నటువంటి జార?ండ్, బీహార్ మరియు ఇతర రాష్ట్రాల నుండి ఈ క్యాంపులో పనిచేస్తున్న వారిని తక్షణమే పంపించాలని, లేనిపక్షంలో ఎన్నికల కోడ్ అనంతరం సుశీ క్యాంప్ యొక్క కార్యకలాపాలను పూర్తి గా నిలిపివేస్తామని హెచ్చరించారు ఈ



కార్యక్రమంలో దుస్సా వెంకటేశ్వర్లు, ఖలీల్, షరీఫ్, కరుణ తేజ, అలువాల కరుణాకర్, సాయి శ్రీనివాస్,, తెలగారపు అప్పారావు, , ఫక్రుద్దీన్, కొండలు, బలుసుపాటి అప్పారావు, నారాయణవరపు రామకృష్ణ, నాంచారయ్య, వెంకటేశ్వరరావు, మారగాని చెన్నారావు, మల్లెల గాంధీ, కొప్పుల రాఘవులు, పంతంగి మురళి, వాకా నాగరాజు, వాకా వెంకటేశ్వరరావు, చిటికెల గోపిరాజు, పంతంగి వెంకటేశ్వరరావు, దేవల రవి, సత్తిబాబు, రాము,మరియు రేజర్ల గ్రామస్తులు,బీసీ సంఘం నాయకులు పాల్గొనడం జరిగింది.

## ఆరోగ్యం మానసిక శ్రేయస్సు అంశంపై పోలీసులకు అవగాహన

**అశ్వాపురం సూర్య మేజర్ న్యూస్)–**






అశ్వాపురం పోలీస్ స్టేషన్ లో లైన్స్ క్లబ్ ఆఫ్ స్టార్ అశ్వాపురం అశ్వాపురం పోలీస్ స్టేషన్ లో సిఐ అశోక్ రెడ్డి ధ్వర్యంలో సివిల్, రిజర్వు పోలీసులకు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ మెంటల్ హెల్త్ అండ్ వెల్ బీయింగ్ స్లోగన్ ఆధారంగా ఈనెల 4 నుండి 12 వరకు నిర్వహించే మానసిక ఆరోగ్యం మానసిక శ్రేయస్సు అనే అంశంపై కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి లైన్స్ క్లబ్ . కౌన్సిలర్ మరియు ప్రెసిడెంట్ నల్లగట్ల సత్య ప్రకాష్ మాట్లాడుతూ పోలీసులు నిత్య జీవితంలో ఎదుర్కొంటున్న ఆంగ్జైటి డిప్రెషన్, పోస్ట్ ట్రోమాటిక్ స్ట్రెస్ డిసార్డర్ వంటి అంశాల గురించి వివరించారు. అనంతరం సిఐ మాట్లాడుతూ లైన్స్ క్లబ్ వారు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం మంచి పరిణామం అని ఇది సమాజానికి అవసరం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, ఏఎస్ఐ రామచంద్రారెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రామిరెడ్డి దామోదర్ రెడ్డి పార్థివ దేహానికి నివాళులు అర్పించిన జల్లిపల్లి కిషోర్

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –**



అనారోగ్య కారణంగా మృతి చెందిన మాజీ మంత్రి రామిరెడ్డి దామోదర్ రెడ్డి పార్థివ దేహానికి మండల పరిధిలోని సీతారాంపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జల్లిపల్లి కిషోర్ శనివారం నివాళు లర్పించారు. సూర్యాపేట జిల్లాలోని తుంగతుర్తి గ్రామంలో ఉంచిన రామిరెడ్డి దామోదర్ రెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించిన జల్లిపల్లి కిషోర్ రామిరెడ్డి దామోదర్ రెడ్డి, రామిరెడ్డి వెంకటరెడ్డి లను ఆదర్శంగా తీసుకొని రాజకీయాలలోకి వచ్చానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్న రోజులలో చరణ్ రెడ్డి సూచన మేరకు అశ్వరావుపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో పోటీ చేసి విజయం సాధించానని అన్నారు. 2013 నుండి 2018 వరకు నియోజకవర్గ ప్రతినిధిగా పనిచేశానని తెలిపారు. రామిరెడ్డి దామోదర్ రెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకి, యువ నాయకులకు తీరనిలోటని ఆయన అన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో జల్లి పల్లి కిషోర్ తో పాటు ఏమర్తి సత్యనారాయణ, కోడెం రాంబాబు, జల్లిపల్లి పుల్లయ్య, కోలా వెంకటేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

## సిపిఐ(ఎం) సానుభూతిపరులు సుంకర అన్నమ్మ మృతి

### –నివాళులర్పించిన సిపిఎం నాయకులు

**వైరా రూరల్(సూర్య న్యూస్):–**



సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధా కర్ వదిన పార్టీ సానుభూతిపరులు సుంకర అన్నమ్మ (58) శుక్రవారం అనారోగ్యంతో మరణించారు. మృతురాలికి భర్త, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. శనివారం వైరా మండలం కొష్టాల గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, సుంకర సుధాకర్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు అమరజీవి సుంకర అన్నమ్మ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. వీరితోపాటు పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు తూము సుధాకర్, నాయకులు గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహనరావు, బాజోజి రమణ, మాడపాటి మల్లికార్జునరావు, షేక్ మజీద్, బంధువులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు తదితరులు నివాళులర్పించారు.

## మణుగూరులో డ్రగ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు



**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)–**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ అశ్విని శనివారం మణుగూరు పట్టణంలోని మెడికల్ షాపులను తనిఖీ చేశారు. డ్రగ్ ఇన్స్పెక్టర్ వస్తున్నారని సమాచారం అందుకున్న కొందరు మెడికల్ షాపులను మూసివేశారు. మణుగూరు పట్టణంలో జరిగిన తనిఖీలు సాధారణమైనవే అని డ్రగ్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

## గృహప్రవేశ ప్రారంభోత్సవంలో పాల్గొన్న లేళ్ల వెంకటరెడ్డి



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –**
మండలంలోని కొమ్ముగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, జూలూరుపాడు మాజీ ఎంపీపీ బానోత్ లాలు నాయక్ నూతన గృహ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి హాజరయ్యారు. కొత్తగూడెం పట్టణంలోని విద్యానగర్ కాలనీలో లాలూ నాయక్ నూతన గృహాన్ని సందర్శించిన వెంకటరెడ్డి మాజీ ఎంపీపీ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు, మండల నాయకులు లేళ్ల గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి దామోదర్ రెడ్డి అంత్యక్రియలకు హాజరైన వెంకట్ గౌడ్

**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)–**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్ అండ్ బి శాఖ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి అంత్యక్రియలు తుంగతుర్తి లో జరిగిన సందర్భంగా ఇల్లందు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన దామోదర్ రెడ్డి కుటుంబ సభ్యులను ప్రమర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ప్రధాని మోదీ చేతుల మీదుగా ఆరెంపుల యువతి పల్లవి అవార్డు స్వీకరణ

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**



ఖమ్మం జిల్లా రూరల్ మండలం ఆరెంపులకు చెందిన యువతి తాళ్లూరి పల్లవి శనివారం ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా అవార్డు అందుకుంది. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ (%AIPA -Artificial intelligence programming assistant%) విభాగంలో ఆమె ఈ అవార్డును అందుకుంది. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన కౌశల్ దీక్షాంత్ సమరోహ్‌లో ప్రధాని యువతలో స్కిల్ డెవలప్‌మెంట్, ఉద్యోగ నైపుణ్యాల్ని పెంచేందుకు ప్రధానమంత్రి సేతు (PM-SETU) పథకాన్ని రూ.60 వేల కోట్లతో ప్రారంభించారు. దీనిలో భాగంగానే అత్యుత్తమ నైపుణ్యం కనపరిచిన పలు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులకు అవార్డులను ప్రదానం చేశారు. దీనిలో భాగంగానే ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ విభాగంలో ఆల్ ఇండియా ట్రేడ్ టాపర్‌గా ఎన్నికైన తాళ్లూరి పల్లవికి ప్రధాని అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పల్లవి తల్లిదండ్రులు తాళ్లూరి రవి, అజిత ఆనందం వ్యక్తం చేశారు.

# శ్రీ మహాలక్ష్మి ప్రతిష్ఠ కార్యక్రమం ప్రారంభం



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయ జీవధ్వజ శిఖర ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమం మండల కేంద్రంలో శనివారం ఘనంగా ప్రారంభించారు.పూజారులు కేతముక్కల పవన్ కుమార్ శర్మ, శ్రీరంగం సనత్ బృందం ఆద్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోపూజ, గణపతి పూజ, పుణ్యహావచనం, పంచగవ్యప్రశస్వ తదితర పూజలతో పాటు యాగశాల ప్రవేశం చేశారు.అనంతరం మహాలక్ష్మి విగ్రహంతో ఊరేగింపు నిర్వహించారు.గ్రామంలోని మహిళలంతా అమ్మవారిపై జలాభిషేకం చేశారు. ఆదివారం హెూమం, పూజా కార్యక్రమాలు, సోమవారం విగ్రహ ప్రతిష్ట, శిఖర ప్రతిష్ట కార్యక్రమాలు ఉంటాయని పూజారులు తెలిపారు.ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ ధాతలు పోలు కనకయ్య,రాజేశ్వరి, పోలు రమేష్, రేణుక, రిత్విక్,నాగరోహిత్, ఆలయ కమిటి సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కాంగ్రెస్ కే సాధ్యం

**-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**
**-పాల్వంచ మండలంలో కొత్వాల విస్తృతపర్యటన**



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం వలనే సాధ్యం అవుతుందనీ రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండలంలోని పలు గ్రామాలలో శనివారం కొత్వాలతో పాటు కాంగ్రెస్ నాయకులు విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్బంగా జగన్నాథపురం, నాగారం గ్రామాల్లో జరిగిన సమావేశాల్లో కొత్వాల మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమం కోసం పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నదన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థలు జడ్పీటీసీ , ఎంపీటీసీ, సర్పంచ్ ల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించేలా కార్యకర్తలు కృషి చేయాలని కొత్వాల అన్నారు.ఈ కార్యక్రమాల్లో మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, ధర్మసోత్ ఉపేందర్, కొండం పుల్లయ్య, పెండ్లి రామిరెడ్డి, బాదర్ల నాగేశ్వరరావు, బానోత్ బాలాజీ, కామాచారి, బ్రహ్మచారి, కుమార్, నాగారం కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు దిగితే నరకమే

**-పట్టించుకోని ఆర్ అండ్ బి, మున్సిపాలిటీ**
**- నాసిరకం మట్టి పోసి బిల్లు చేసుకున్న కాంట్రాక్టర్**





ఇల్లందు ఆర్సి, సూర్య (మేజర్న్యూస్)-ఇల్లందు పట్టణంలోని కళాంజలి థియేటర్ దగ్గర నుండి జగదాంబ సెంటర్ వరకు రోడ్డు పక్కన మట్టి కొట్టుకుపోవడంతో వాహనదారులు ఇబ్బందులకు గురి అవుతున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనాలను నడిపే చోదకులు రోడ్డు ఎక్కాలంటే ఎక్కడ పడిపోతా మేమోనని భయాందోళనలకు గురి అవుతున్నారు. అయితే రోడ్డు ఎక్కబోయి ఇటీవల అనేకమంది ప్రమాదాలకు గురి అయ్యారుకూడా. కాగా ఈ విషయాన్ని ఎవరికి చెప్పాలో అర్థం కాక సర్దుకు పోవాల్సి వస్తున్నది.మున్సిపాలిటీ పాలకవర్గం గడువు పూర్తి కావడంతో సమస్యలను పట్టించుకునే నాథుడే కరువయ్యారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇటీవల సింగరేణి గ్రౌండ్లో జరిగిన దసరా ఉత్సవాల సందర్భంగా రోడ్డు అంచుల వెంట మట్టి పోయిస్తారని ప్రజలు ఊహించినప్పటికీ ఎవరూ పట్టించుకోలేదని వాపోతున్నారు.కాబట్టి ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు అంచున నాణ్యత గల మట్టిని పోయిస్తే ప్రమాదాల నుండి తప్పించుకొనవచ్చునని అంటున్నారు.

# 23వ రోజుకు చేరిన డైలివేజ్ ఔట్ సోర్సింగ్ వర్కర్ ల నిరవదిక సమ్మె

**-వివిధ శిబిరాలను సందర్శించిన జేఏసి నాయకులు**



ఇల్లందు ఆర్సి, సూర్య (మేజర్ న్యూస్)-ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్లలో పనిచేస్తున్న డైలివేజ్ ఔట్ సోర్సింగ్ వర్కర్ ల సమ్మె 23వ రోజుకు చేరుకుంది. తమకు రావలసిన వేతనాలు చెల్లించాలని, టైమ్ స్కేల్ అమలు చేయాలని పాత వేతనాలు చెల్లించాలని తదితర అంశాలపై సమ్మె చేస్తున్నారు.హాస్టళ్లు దసరా సెలవులు ముగించుకొని తిరిగి ప్రారంభం అవుతున్న నేపద్యం లో హాస్టల్ డైలివేజ్ ఔట్ సోర్సింగ్ వర్కర్లు తమ తమ హాస్టళ్ల వద్దే సమ్మె శిబిరాలను ప్రారంభించుకున్నారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి జేఏసీ నాయకులు లక్ష్మణ్, లక్ష్మీనారాయణ రామకళా మంగలు రొంపెడు బాలికల ఆశ్రమ పాఠశాల వద్ద సమ్మె శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్ డైలీ వేజ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తున్నదని కార్మికులతో వెట్టి చాకిరి చేయిస్తూ ఊడిగం చేయిస్తున్నారని వాపోయారు. ఇవ్వ వలసిన వేతనాలు ఇవ్వడం లేదని వాళ్ళకు కొత్త మెనూ ప్రకారం మరింత పని భారం పెంచిందని వారికి టైమ్ స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో స్వామి, తారబాయ్, నాగేశ్వరరావు, వజ్జ నగేష్, కుమార్, హాస్టల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం ఎంతో పవిత్రమైనది-అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న

**-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**
**-పాత పాల్వంచ సాయిబాబా దేవాలయంలో పుణ్యస్థితి పూజలు**

పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)- అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న అని అన్నదానం ఎంతో పవిత్రమైనదని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాత పాల్వంచ లోని శ్రీ షిరిడి సాయిబాబా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న సాయిబాబా 107వ పుణ్యస్థితి (సమాధి) పూజోత్సవాల్లో భాగంగా శనివారం సుమారు 1000 మంది భక్తులకు మహా అన్నదానం నిర్వహించారు. పూజారి దానోజు సతీష్ ఆచార్యులు ఆధ్వర్యంలో షిరిడి సాయిబాబాకు అఖండ దీపారాధన, ఉద్వాసన,ధుని పూజలు నిర్వహించారు.అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ భక్తులకు అన్నదానం చేస్తే ఎంతో పుణ్యం వస్తుందన్నారు. సాయిబాబాకు అన్నదానం ఎంతో ఇష్టమని కొత్వాల అన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయం ధర్మకర్తల మండలి వ్యవస్థాపకులు ఆలయ ధర్మకర్త ముత్యాల కోటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ, గంధ మల్ల రాజయ్య, పాశం నాసరయ్య, గూడపాటి నాగేశ్వరరావు, ముదిగొండ శ్రీనివాసరావు, బొట్టు రమేష్, చింతలచెరువు, జనార్ధన రెడ్డి,మాజీ జడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు కొండం వెంకన్న, వై వెంకటేశ్వరరావు, లోగాని సత్యనారాయణ, దోప్పలపూడి వెంకటేశ్వరరావు, పాశం నరసింహారావు, పాశం గోపాలరావు పెద్దింటి రాంబాబు, మహేందర్, ఉట్కూరి శ్రీను, వంగ రమేష్, రౌతు మల్లేష్, బర్ల అన్వేష్, శంకర్ రెడ్డి, అమృతవల్లి శైలజ, ముత్యాల కృష్ణవేణి, వరలక్ష్మి, కృష్ణకుమారి, పార్వతమ్మ, ఆకుల కృష్ణవేణి, సునీత, జ్యోతి, విజయలక్ష్మి, శివరంజని, సావిత్రమ్మ, గీత, సంధ్య, భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# జీనేక్స్ నవతరం ఇండియా పంట దిగుబడి పై అవగాహన



ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండల పరిధిలోని సందిబంధం గ్రామంలోని బొమ్మల నరసింహారావు అనే రైతు టాపర్ సింహ రకం (1134) మక్కల పంటను శనివారం ప్రవేట్ లిమిటెడ్ కంపెనీ వారు స్వయంగా పంట వద్దకు వెళ్లి పరిశీలించారు. తదనంతరం మొక్కజొన్న పంట జీనేక్స్ సీడ్స్ ఇండియా ప్రవేట్ లిమిటెడ్ కంపెనీ వారి పంట దిగుబడిపై 500 మంది రైతులతో అవగాహన సదస్సు నిర్వహించారు. జినేక్స్ వారి నవతరం హైబ్రిడ్ మొక్కజొన్న విత్తనాల కంకి పొడవుగా బలమైన గింజలతో ఉన్నాయని దీనివల్ల అధిక దిగుబడి వచ్చిందని రైతులు ఎంతో సంతృప్తి వ్యక్తం చేశారు. కష్టపడి సాగుచేసిన మొక్కజొన్నల పంటకు అధిక దిగుబడి రాబడి వచ్చినప్పుడే రైతులకు అసలైన ఆనందం లభిస్తుందన్నారు.ఈ సందర్భంగా కంపెనీ యజమాన్యం శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ విత్తనంలో పంట పండించిన రైతుకు అధిక దిగుబడి రావడం ఏజెన్సీ గ్రామీణ రైతులతో పాటు డీలర్లకు కంపెనీకి గొప్ప పేరు ప్రాఖ్యతలు లభించిందని వారు ఆశా భావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలోప్రముఖ వ్యాపారస్తులు వ్యామస్వామి జనార్దన్ రావు,గౌరిశెట్టి శ్రీనివాసరావు, అబ్బు నాగేశ్వరరావు,అనుమోల వెంకటేశ్వర్లు, తాటికొండ వెంకటాచారి, అనుమోల వెంకటేశ్వరరావు, కొమరం హనుమంతరావు కార్తీక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# రీజినల్ స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన జియం కృష్ణయ్య



ఇల్లందు ఆర్సి, సూర్య (మేజర్ న్యూస్)-వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ 2025-26 గాను ఇల్లందు ఏరియా వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రీజినల్ స్థాయి (మణుగూరు,ఇల్లందు ఏరియా) క్రీడా పోటీలను ఏరియా జనరల్ మేనేజర్ వి.కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు ఆడడం వల్ల శారీరక దారుఢ్యం మానసిక ఒత్తిడి పెంపొందించుకోవచ్చని, ఉద్యోగులు తమ రోజువారి విధులలో భాగంగా ప్రతిరోజు 30 నిమిషాల పాటు తప్పకుండా వ్యాయామం చేయాలని తద్వారా ఆరోగ్యంగా ఉంటామని, క్రీడల వల్ల క్రీడాకారులకు ఒక క్రమశిక్షణ ఏర్పడుతుందని, ప్రతి సంవత్సరం సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా ఈ క్రీడలను నిర్వహిస్తుందని యువ ఉద్యోగులు క్రీడలపై మక్కువ చూపి క్రీడలలో రాణించి ఇల్లందు ఏరియాకు మంచి పేరును తీసుకురావాలని తెలిపారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని కబడ్డీ, బాల్ బాడ్మింటన్ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టూ జిఎం డి.రామస్వామి, యాక్టింగ్ డీజిఎం పర్సనల్ బోడ శ్యాం ప్రసాద్, అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ జాన్ వెస్లీ, గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్, ప్రతినిధ్య సంఘం వైస్ ప్రెసిడెంట్ జే.వెంకటేశ్వర్లు, సీనియర్ పి.ఓ, క్రీడల గౌరవ కార్యదర్శి వి.అజయ్, క్రీడల సమన్వయకర్త కాలవల వెంకటేశ్వర్లు, జనరల్ కెప్టెన్ దాట్ల శ్రీకాంత్, ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# సిపిఐలో చేరిన మాజి ఉపసర్పంచ్

-పార్టీ కార్యకర్తలకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుంది.
-సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా



ఆళ్లపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)-పార్టీ కార్యకర్తలకు ఎప్పుడు అండగా సిపిఐ ఉంటుందని భద్రాద్రి కొత్తగూడెం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా అన్నారు. శనివారం మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొన్నారు. వారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆళ్లపల్లి గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ గుంతోజు సదానంద చారి సిపిఐ పార్టీలో చేరారు. కండువా కప్పి పార్టీ లోకి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని, ఆళ్లపల్లి మండలంలోని ఐదు ఎంపిటిసి స్థానాలు, 12 గ్రామపంచాయతీలు, జడ్పిటిసి అన్ని స్థానాలలో అభ్యర్థులను నిలబెట్టి వారి గెలుపు కోసం అహర్నిశుల కష్టపడి విజయం సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. కష్టపడితే విజయాలు సొంతమవుతాయని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పినపాక నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి, సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి, ఆళ్లపల్లి మాజీ వైస్ ఎంపిపీ రేసు ఎల్లయ్య,సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పరమ ఇమ్మానియేల్, సిపిఐ జిల్లా నాయకులు గొగ్గెల కృష్ణయ్య, సిపిఐ మండల కార్యదర్శి కొమరం హనుమంతరావు, సహాయ కార్యదర్శి నరెడ్ల రాంబాబు, ఏఐటీయూసీ మండల కార్యదర్శి కుంట సహాదేవ్, మాజీ జెడ్పిటిసి గొగ్గెల లక్ష్మి, మాజీ ఉపసర్పంచ్ మలిపెద్ది లాజర్, మండల నాయకులు మద్దెల వెంకటేశ్వర్లు, కసనబోయిన నరేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి

**-కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య**



కొత్తగూడెం ఆర్సి,సూర్య (మేజర్ న్యూస్)-కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య పిలుపునిచ్చారు. శనివారం కొత్తగూడెం నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం కొత్తగూడెం క్లబ్‌లో పొదెం వీరయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యులు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మళ్ళీ సత్తా చాటే సమయం ఆసన్నమైందని, ప్రతి కార్యకర్త నాయకుడు ఏకమై కృషి చేసి పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. అధ్యక్షులు పొదెం వీరయ్య మాట్లాడుతూ స్థానిక సంస్థలఎన్నికల్లో పోటీ చేయదలచిన అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం కొత్తగూడెంలో నిర్వహించబడుతుందని తెలిపారు. ఆదివారం ఉదయం అశ్వారావుపేట, మధ్యాహ్నం ఇల్లందు నియోజకవర్గాల్లో శాసనసభ్యుల ఆధ్వర్యంలో ఈ దరఖాస్తు స్వీకరణ సమావేశాలు జరుగుతాయని పేర్కొన్నారు. అదేవిధంగా సోమవారం ఉదయం పినపాక నియోజకవర్గంలో, మధ్యాహ్నం భద్రాచలం నియోజకవర్గంలో ముగింపు సమావేశాలు, దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి జడ్పిటిసి నియోజకవర్గానికి ముగ్గురు సభ్యులను నియోజకవర్గ కమిటీల ద్వారా ఎంపిక చేసి పంపించనున్నట్లు, అలాగే స్థానిక శాసనసభ్యుల సిఫార్సులు కూడా పరిగణనలోకి తీసుకుంటామని వివరించారు. సమావేశం ప్రారంభానికి ముందు స్వర్గీయ రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి అకాల మరణంపై చింతిస్తూ, 2 నిమిషాల మౌనం పాటించారు. అనంతరం వేదికపై ఉన్న నాయకులు మాట్లాడి, అభ్యర్థుల దరఖాస్తులు స్వీకరించారు. ఈ సమావేశంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ లు మోతుకూరి ధర్మారావు, నాగ సీతారాములు, టీపీసీసీ సభ్యులు బాల శౌరి, ఏనుగుల అర్జునరావు, తోట దేవి ప్రసన్న, పసుపులేటి వీరబాబు, గడిపల్లి కవిత, కొత్వాల్ శ్రీనివాస్, కోనేరు చిన్ని, యడవల్లి కృష్ణ, బిక్కసాని నాగేశ్వరావు, జలీల్, మొహమ్మద్ ఖాన్, చీకటి కార్తీక్, రామ్ లక్ష్మణ్, సురేష్ నాయక్, గద్దల రమేష్, నూకల రంగారావు తదితరులు పాల్గొన్నారు.



# హుస్సేన్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి



**-సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా**

ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - మండల పరిధిలోని మర్కోడు గ్రామానికి చెందిన మహమ్మద్ హుస్సేన్ శనివారం ఉదయం అనారోగ్యంతో మృతిచెందగా మృతుని వార్త విన్న వెంటనే సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా వారి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు మనోధర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పుల్లారెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య, సిపిఐ మండల కార్యదర్శి కొమరం హనుమంతరావు, కో ఆప్షన్ సభ్యులు ఎస్ కే రహీం, తదితరులు పాల్గొన్నారు.

# నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న కూసన వీరభద్రం



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-కొత్తగూడెం పట్టణంలో ఐఎంఏ ఫంక్షన్ హాల్‌లో సూర్యనారాయణ ద్వితీయ కుమార్తె నిశ్చితార్థ వేడుకలకు బాబు క్యాంపు మాజీ ఎంపీటీసీ, టీబీజీకేఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసన వీరభద్రం పాల్గొని నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బోయపాటి నాగేశ్వరరావు దంపతులు, ఆర్య రాజు దంపతులు, ఐ.సంజీవరావు , బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరికలు



**-కండువా కప్పి ఆహ్వానించిన రేగా**

మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)- పినపాక మండలంలోని ఎల్చిరెడ్డిపల్లి గ్రామంలోని అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన 20 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ చేరికతో గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలం మరింతగా పెరిగిందని రేగా కాంతారావు అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం, అభివృద్ధి దిశగా కృషి చేసే పార్టీగా బిఆర్ఎస్ నిలుస్తు%శీ% దన్నారు. గ్రామ ప్రజలు రేగా కాంతారావు నాయకత్వంపై విశ్వాసం ఉంచి పార్టీకి పెద్ద ఎత్తున మద్దతు తెలపడం ఆనందకరమని స్థానిక నేతలు తెలిపారు.

# ఖమ్మంలో సి.పి.ఐ చారిత్రక సభ

-నేడు సన్నాహక సమావేశం
- హాజరుకానున్న డి.రాజా
-బలానికనుగుణంగా స్థానిక సంస్థలలో పోటీ
-మీడియా సమావేశంలో బాగం హేమంతరావు



**ఖమ్మం, (సూర్య బ్యూరో):**
ఖమ్మంలో సి.పి.ఐ శతాబ్దిసంవత్సర ముగింపు ఉత్సవాల సందర్భంగా చారిత్రక సభ నిర్వహించనున్నట్లు సి.పి.ఐ జాతీయ సమితిసభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. ఈ సభ చారిత్రికసభఏర్పాట్లకు సంబంధించి ఆదివారం సన్నాహక సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. శనివారం ఖమ్మం గిర ప్రసాద్ భవన్ లో జరిగిన మీడియా సమావేశంలో హేమంతరావు మాట్లాడుతూ ప్రజా పోరాటాలు హక్కుల కోసం పోరాడుతూ, దేశ రాజకీయాలలో ఒక విశిష్టస్థానాన్ని సంపాధించుకున్న సి.పి.ఐ ఖమ్మం జిల్లాలో ముగింపు సభను 2025 డిసెంబర్ 26న నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల 5న జరిగే సన్నాహక సమావేశానికి సి.పి.ఐజాతీయ కార్యదర్శి డి.రాజా, జాతీయ నాయకులు, బినయి విశ్వం, కె.నారాయణ, అజీజాపాషా, సి.పి.ఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుతోపాటు, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్నాటక, పుదుచ్చేరి రాష్ట్రాల కార్యదర్శులు హాజరు కానున్నారని హేమంతరావు తెలిపారు.

**నాటి పోరాట ఘట్టాలు నేటి యువతకు:**
భారత కమ్యూనిస్టుపార్టీ వందేళ్ళ సుదీర్ఘప్రస్తానంలో అనేక చారిత్రక ఘటాలున్నాయని నాటి పోరాట చారిత్రక ఘటాలను నేటి యువతరానికి తెలియజేసేందుకు విస్తృత ప్రచారం నిర్వహించనున్నట్లు హేమంతరావు తెలిపారు. సాయుధ తెలంగాణ పోరాటంలోనూ, ఆ తరువాత భూపోరాటాలలోను సి.పి.ఐ కీలక భూమిక పోషించిందన్నారు. వేల ఎకరాల భూములను పేదలకు పంచిన ఘనత కమ్యూనిస్టుపార్టీకి దక్కిందన్నారు. ప్రజల హక్కుల కోసం, సంక్షేమం కోసం రైతాంగ సమస్య పరిష్కారం కోసం పోరాడిందన్నారు. గ్రామ గ్రామాన శత సంవత్స సంబరాలు సందర్భంగా సభలు, సమావేశాలు నిర్వహించి యువతను కార్యోన్ముకులను చేస్తామని, అదే సందర్భంలో రాజకీయ సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తామని హేమంతరావు తెలిపారు. ఖమ్మం జిల్లాలో లక్షలాది కుటుంబాలకు శత సంవత్సర ముగింపు సందేశాన్ని అందిస్తామని పేర్కొన్నారు.

**బలానికనుగుణంగా పోటీ**
స్థానిక సంస్థల ఎన్నికలల్లో సి.పి.ఐ బలానికి అనుగుణంగా పోటీ చేయనున్నట్లు హేమంతరావు తెలిపారు. జిల్లాలో కలిసివచ్చే రాజకీయపార్టీలతో ఎన్నికల సర్దుబాటు ఉంటుందని ఆయన తెలిపారు. సి.పి.ఐ కి బలమైన గ్రామాలలో ఎట్టి పరిస్థితులలో పోటీ చేస్తామని హేమంతరావు తెలిపారు. బి.సి. రిజర్వేషన్లను సి.పి.ఐ స్వాగతిస్తున్నదని ఈ విషయంలో కొన్ని రాజకీయపార్టీలు ద్వంద వైఖరిని అవలంభిస్తున్నాయని దీనిని సి.పి.ఐ నిరసిస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో విజయం సాధించేందుకు కార్యకర్తలు సన్నద్ధం కావాలని అయన పిలుపు నిచ్చారు. ఈ మీడియా సమావేశంలో జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, రాష్ట్ర సమితిసభ్యులు ఏర్రాబాబు, ఎస్.కె. జానిమియా, ఏపూరి లతాదేవి, కొండపర్తిగోవిందరావు, సిద్ధినేని కర్ణకుమార్ తదితరులుపాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

-కేంద్రాలను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ డాక్టర్.పి.శ్రీజ



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
నామినేషన్ కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్.పి.శ్రీజ ఆదేశించారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ,ఎంపీఓ,ఐకేపీ, యంఈవో కార్యాలయాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను శనివారం ఆమె పరిశీలించారు.నామినేషన్ ప్రక్రియ కు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అధికారులతో చర్చించారు. ఎలాంటి అటంకాలు లేకుండా నామినేషన్ జరగాలని ఆదేశించారు. అవసరమైన సిబ్బంది ని తీసుకోవాలన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల కు సంబంధించిన నామినేషన్ల కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఎన్నికల నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు.ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం యర్రయ్య మండల విద్యాశాఖ అధికారి చలపతిరావు,పంచాయతీరాజ్ ఏఈ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం రూరల్‌లో దంచికొట్టిన వాన

– అర్ధగంట వ్యావధిలోనే 89.5 మిల్లీమీటర్ల వర్షపాతం



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**
బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావం, వాయుగుండం ఎఫెక్ట్ శనివారం ఖమ్మం రూరల్ మండలంలో స్పష్టంగా కనపడింది. దీంతో సాయంత్రం 4 గంటల సమయంలో ఒక్కసారిగా వాతావరణంలో మార్పు సంభవించింది. ఆ వెంటనే దట్టమైన మేఘాలు అలుముకోవడం, కాసేపటికి భారీ నుంచి అతి భారీ వర్షం కురవడంతో అనేక గ్రామాల్లోకి వరద నీరు వచ్చి చేరింది. ఏదులాపురం మున్సిపాలిటీ, ఖమ్మం రూరల్ మండలంలో కురిసిన భారీ వర్షానికి జనజీవనం కాసేపు పూర్తిగా స్తంభించిపోయింది. ఉదయం నుంచి ఉక్కపోత, అధిక ఉష్ణోగ్రతలతో అల్లాడిన మండల వాసులకు సాయంత్రం వేళ కురిసిన భారీ వర్షంతో ఉపశమనం కలిగింది.అయితే భారీ వర్షం పట్ల పత్తి, మిరప తోటలకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉంటుందని రైతులు వాపోయారు. ఆయా గ్రామాల్లో వరి పొలాలు ఇప్పుడిప్పుడే ఈనే దశకు రావడంతో భారీగా వీచిన గాలి దుమారానికి వరి పొలాలు నేలవాలిపోయే అవకాశం ఉందని సాగు రైతులు ఆందోళనకు గురయ్యారు. సాయంత్రం వేళ ఒక్కసారిగా వర్షం కురవడంతో మున్సిపాలిటీ పరిధిలోని పాఠశాల నుండి ఇంటికి వెళ్లే విద్యార్థులు, వివిధ పనులు ముగించుకుని ఇంటికి చేరుకునే వాహనదారులు, పాదాచారులు ఇబ్బందులకు గురయ్యారు. పలు గ్రామాల్లో నిలిచిన వరద నీరును తొలగించేందుకు గ్రామ పంచాయతీ సిబ్బంది అప్రమత్తమై సహాయక చర్యలు చేపట్టారు.

## కూసుమంచి గ్రామం లో శ్రీ శ్రీ శ్రీ దుర్గా మాత ఉత్సావ గౌడ్ కమిటీ మూడవ వార్షికోత్సవం ఆధ్వర్యంలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు వేడుకలు



**కూసుమంచి -సూర్య మేజర్ న్యూస్**
కూసుమంచి మండలం, గ్రామంలోశ్రీ శ్రీ శ్రీ దుర్గా మాత ఉత్సావ గౌడ్ కమిటీ ఆధ్వర్యంలో మూడవ వార్షికోత్సవంలో శరన్నవరాత్రులు ఉత్సవాలను భక్తులు అత్యంత మూడవ వార్షికోత్సవంలో వైభవ ంగా జరుపుకుంటున్నారు.. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం అవతాం ంలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. భారీ ఎత్తున భక్తులు ఘనంగా పూజలు చేశారు.. భారీ ఎత్తున అనంతరం ప్రత్యేకంగా పూజలు చేశారు. డాన్సులు, అనంతరం తీర్థ ప్రసాదాలను భక్తులకు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యగార్లు ప్రదీప్ శరత్ మంద నాగులు మంద నాగేశ్వరరావు అర్వపల్లి నాగేంద్ర ప్రసాద్ నాగమణి మంద రాంబాబు మంద చంద్రశేఖర్ మంద



ప్రసాదు అర్వపల్లి సాయి ఉదయ్ గని మంద నరేష్ మల్లేష్ ఉపేందర్ మంద పెద్ద వెంకన్న, మంద చిన్న వెంకన్న తాళ్ల పెల్లి ఉపేందర్ భాను గౌడ్ మంద మధు మోహన్ రావు జానకి రామ్ అర్వపల్లి ఉపేందర్ వేదాన్సు పూజ శ్రీ జయ శ్రీ అర్వపల్లి శీను ఉపేందర్ గౌడ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## త్రివేణి స్కూల్ లో అండర్15రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు ఎంపికైన విజేతలు




**ఖమ్మం, (సూర్య బ్యూరో):**
ఖమ్మం జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 4వ తేదీన త్రివేణి స్కూల్ నందు ప్రారంభ మైన ఉమ్మడి ఖమ్మం జిల్లా చెస్ పోటీలలో రాష్ట్రస్థాయికి విద్యార్థులు ఎంపికయ్యారు.ఎంపికైన విజేతలు అండర్ 15 బాలికలు: పి.రీతు శ్రీ ఖమ్మం,ఎన్ . భావజ్ఞా కల్లూరు.జే.శ్రీకళ నేలకొండపల్లి, గురుకుల స్కూల్,జి.హర్షిత ములకలపల్లి గురుకుల స్కూల్, బాలుర విజేతలు వి ఆకాశ్,అనీష్ సూర్యమోక్షిత్ ఆయుష్మాన్ బ్లూమింగ్ మైండ్ స్కూల్,కే.హరిహత్ సెడార్ వ్యాలీ స్కూల్,స్పెషల్ ప్రైసెస్:పి. ఈశ్వర్, డి హ్యూమన్,,సిహెచ్ గౌతమ్ కృష్ణ, ఏ .శ్రీరామ్,శివ నాగసాయి,కేతన్.ఈ పోటీలకి ముఖ్య అతిథిగా డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి చెస్ అసోసియేషన్ సెక్రటరీ గోపికృష్ణ జోష్న.సి. ఆర్.ఓ. మురళీకృష్ణ,ప్రిన్సిపల్ పి రాజేంద్రప్రసాద్ విజేతలకు బహుమతులు అందజేశారు



# కాంగ్రెస్ అధిష్టానం అవకాశం ఇస్తే ప్రజాసేవకు సిద్ధం:పాపిన్ని జనార్దన్

**-జడ్పీటీసీ కొరకు పార్టీ పెద్దలతో సంప్రదింపులు జరుపుతున్న పిజెఆర్**



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) - కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం అవకాశమిస్తే ప్రజాసేవ చేయడానికి తను సిద్ధంగా ఉన్నట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాపిన్ని జనార్దన్ రావు (పిజెఆర్)ఒక ప్రకటనలో తెలిపారు.జూలూరుపాడు మండల జడ్పిటిసి స్థానం బీసీ జనరల్ కు కేటాయించడంతో ప్రజాసేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు జనార్దన్ చెప్పారు.ఈ విషయమై కాంగ్రెస్ అధిష్ఠానం,నియోజకవర్గ పెద్దను సంప్రదించినట్లు పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారం లేని సమయంలో తాను పార్టీని అంటిపెట్టుకుని ఉన్నానని,కాంగ్రెస్ పార్టీపై అభిమానం జిల్లా నాయకుల ఆదేశాల మేరకు గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలో రావడానికి తన వంతు కృషి చేసానని జనార్దన్ పేర్కొన్నారు. ప్రస్తుతం జూలూరుపాడు జడ్పిటిసి బీసీ జనరల్ కావడంతో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి గెలుపొందుతానని అన్నారు.మండల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ జూలూరుపాడు మండల అభివృద్ధికి పాటుపడతానని తనపై నమ్మకంతో అధిష్ఠానం అనుమతిస్తే కాంగ్రెస్ నుండి పోటీ చేసి మరిన్ని సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలియజేసారు.

# పత్తి రైతుల సౌకర్యార్థం కపాస్ కిసాన్ యాప్ శిక్షణా కార్యక్రమం






కొత్తగూడెం సూర్య (మేజర్ న్యూస్)-మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో శనివారం కపాస్ కిసాన్ యాప్ వినియోగంపై సమగ్ర శిక్షణా కార్యక్రమం సాఫ్ట్‌వేర్ టెక్నికల్ బృందం సహకారంతో నిర్వహించబడింది. ఈ శిక్షణ కార్యక్రమం పత్తి రైతులకు మరింత సులభతరమైన, పారదర్శకమైన మరియు డిజిటల్ విధానంలో కొనుగోలు సదుపాయాలు అందించాలనే లక్ష్యంతో చేపట్టబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ ప్రాంతీయ మార్కెటింగ్ ఉప సంచాలకురాలు వి. పద్మావతి, సిపిఒ సంజీవరావు, జిల్లా మార్కెటింగ్ అధికారి నరేందర్, వ్యవసాయ అధికారి బాబూరావు తో కలిసి పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కపాస్ కిసాన్ యాప్ రైతులకు ఒక సమగ్ర సమాచార వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ యాప్ ద్వారా రైతులు తమ పత్తి అమ్మకాల వివరాలు, రోజువారీ మార్కెట్ ధరలు, పంట తూకం వివరాలు మరియు చెల్లింపు సమాచారాన్ని సులభంగా తెలుసుకోవచ్చని తెలిపారు. యాప్ ద్వారా పత్తి కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత పెరిగి, రైతులకు సమయానికి న్యాయమైన ధర అందేలా చర్యలు చేపట్టినట్లు ఆమె వివరించారు.జిల్లా వ్యవసాయ అధికారి బాబూరావు మాట్లాడుతూ డిజిటల్ టెక్నాలజీ వినియోగం ద్వారా రైతులు మధ్యవర్తుల దుర్వినియోగం నుండి రక్షించబడతారని, మార్కెట్ లావాదేవీలపై స్పష్టమైన సమాచారం అందుకోవచ్చని అన్నారు. కపాస్ కిసాన్ యాప్ రైతుల చేతుల్లో సమాచార శక్తిని అందిస్తున్నదని, దీనిని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.జిల్లా మార్కెటింగ్ అధికారి నరేందర్ మాట్లాడుతూ ఈ యాప్ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాల పనితీరులో సమయపాలన,సామర్థ్యం పెరుగుతుందని, రైతులకు చెల్లింపులు ఆలస్యం కాకుండా డిజిటల్ పద్ధతిలో జరగడం వలన నమ్మకం పెరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సాఫ్ట్‌వేర్ కంపెనీ ప్రతినిధులు యాప్ వినియోగంపై ప్రాక్టికల్ ప్రదర్శన ఇచ్చి, ఏఈఓ,ఎంఏఓ, ఏడిఏ లు, మార్కెటింగ్ సిబ్బందికి దశలవారీగా యాప్ ఉపయోగించే విధానం వివరించారు.

## పిడుగుపాటుకు గురైన ఇద్దరు మహిళలు,ఒక బాలుడు

- **ఎలకలొడ్డు గ్రామ సమీప పొలంలో సంఘటన**
- **పిడుగు పడి తీవ్రంగా కాలిన కొర్రా కవిత,ఝాన్సీ,సంతోష్ కుమార్**
- **క్షతగాత్రులు రాంపురం గ్రామం ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులు**



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) మండలంలోని ఎలకలొడ్డు గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో శనివారం పిడుగు పడడంతో రాంపురం గ్రామానికి చెందిన ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి.మండలంలో శనివారం సాయంత్రం భారీ వర్షం కొరవడంతో వ్యవసాయ పనులకు పొలానికి వెళ్ళిన ఒకే కుటుంబానికి చెందిన కొర్రా కవిత(40)ఝాన్సీ(35) సంతోష్ కుమార్ (10) ఓ చెట్టు వద్ద ఉన్నారు.ఒక్కసారిగా ఉరుములు మెరుపులు మెరవడంతో ముగ్గురు పిడుగుపాటుకు గురై ప్రమాదం పాలయ్యారు.పొలం పనులకు వెళ్లిన వారు ఎంతకీ ఇంటికి తిరిగి రాకపోవడంతో కవిత భర్త కొర్ర రమేష్ పొలం వద్దకు వెళ్లి చూడగా వారు కాలిపోయి అపస్మారక స్థితిలో ఉండడాన్ని చూసి తమ కుటుంబీకులకు గ్రామస్తులకు సమాచారం ఇవ్వడంతో వారి సహాయంతో గాయపడిన వారిని పొలం వద్ద నుంచి వాగును మోకుల సహాయంతో దాటుకుంటూ ట్రాక్టర్ లోకి చేర్చి గ్రామంలోకి తీసుకువచ్చి ఆటో ద్వారా కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.పిడుగుపాటుకు గురైన క్షతగాత్రులు కవిత, ఝాన్సీ, సంతోష్ కుమార్ లకు ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు.వారి ఆరోగ్య పరిస్థితిపై పూర్తి సమాచారము తెలియాల్సి ఉంది.రాంపురం గ్రామానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులు పిడుగుపాటుకు గురవడంతో గ్రామంలో ప్రజలు సానుభూతిని వ్యక్తం చేస్తున్నారు.





# ధన్బాద్ గ్రామములో ఉచిత మెడికల్ క్యాంప్

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-కొత్తగూడెం ఏరియాలో సింగరేణి మెడికల్ , హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా జి.ఎం. ఎం షాలెం రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం ఏరియా పరిధిలోని వెంకటేష్ ఖని కోల్ మైన్ పర్యావరణ అనుమతులలో బాగంగా ధన్బాద్ గ్రామ పరిసర ప్రాంత ప్రజలకు శనివారం ఉచిత ఆరోగ్య సీరాన్ని నిర్వహించారు.ఈ ఉచిత మెడికల్ క్యాంప్ లో సింగరేణి మెయిన్ హాస్పిటల్ హెల్త్ డాక్టర్ డి. లలిత, స్టాఫ్ నర్స్, వారి బృందం వారిచే మెడికల్ కాంప్ కు హాజరుయిన వారికి చెక్కెర వ్యాది, బిపి, గుండెకు సంబంధించినవి, ఊబకాయమునకు కాలానుగుణ వ్యాధులకు సంభధించిన ఆరోగ్య సమస్యలను తెలుసుకొని నిర్ధారణ పరీక్షలు చేసారు. వ్యాధులనుండి ఎలా కాపాడుకోవాలో, పాటించవలసిన పద్ధతులు, సూచనలు, సలహాలు తెలియజేసి వారికి మందులను అందించారు. ఈ ఉచిత వైద్య శిబిరాలు ఆగష్టు 26 నుండి ఈనెల 4 వరకు వికె కోల్ మైన్స్ ప్రభావిత 10 గ్రామాలకు నిర్వహించారు 750 మందికి పైగా పాల్గొని ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగపరుచుకున్నారు.ఈ కార్యక్రమానికి వెంకటేష్ ఖని కోల్ మైన్ సంక్షేమ అధికారి ఎండి.ఖలీల్ అహ్మద్, ఫిట్ సెక్రటరీ ఐఎన్టియూసి యూనియన్ ఎం ఆర్ కే ప్రసాద్, ఫిట్ సెక్రటరీ ఏఐటియూసి యూనియన్ గోపు కుమార్, ధన్బాద్ గ్రామ సెక్రెటరీ ఉపేందర్, గ్రామస్తులు, మెడికల్ సిబ్బంధి పాల్గొన్నారు.

## జూలూరుపాడు ఉన్నత పాఠశాల వంటగదిలోని సామాగ్రి చోరీ

**పోలీసులకు ఫిర్యాదు చేసిన ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనర్సయ్య**

జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)జూలూరుపాడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని వంట గదిలో చోరీ జరిగింది.వివరాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు తప్పెట లక్ష్మీనరసయ్య తెలిపారు.దసరా సెలవులు ముగియడంతో శనివారం పాఠశాల పునః ప్రారంభమైందని,పాఠశాల విద్యార్థులకు వంట సదుపాయాన్ని ఏర్పాటు చేసేందుకు వచ్చిన వంట సిబ్బంది వంటగది వద్దకు వెళ్లి చూడగా గది తలుపులు అప్పటికే పగులగొట్టి ఉండడాన్ని గుర్తించి తనకు సమాచారం అందించారని,పాఠశాలలోని ఉపాధ్యాయులతో వెళ్లి వంటగది తాళాన్ని తీసి పరిశీలించగా కొన్ని వంట పాత్రలు కనిపించకపోవడంతో సెలవు రోజుల్లో గుర్తు తెలియని వ్యక్తులు వంట సామాగ్రి అపహరించినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేసామని పేర్కొన్నారు.అపహరణకు గురైన వంట సామాగ్రి విలువ సుమారు పదివేల రూపాయల వరకు ఉంటుందని ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నరసయ్య తెలిపారు.

